జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 31 జనవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 274 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఏపీలో భారీ పెట్టుబడులకు

# పచ్చజెండా



- రూ.44,776 కోట్ల పెట్టుబడులు..
- 20 వేల మందికి ఉద్యోగాలు
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు
- తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలి

**అమరావతి**

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ (ఎస్ఐపీబీ) 3వ సమావేశం గురువారం నిర్వహించారు. ఇందులో 15 ప్రాజెక్టులకు సంబంధించి రూ.44,776 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చలు జరిపి - మిగతా3లో





## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు

# దిశగా ముందడుగు

- హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు అదేశాలు జారీ
- ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.
- లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు

**కర్నూలు**

కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు స్థలం, వసతుల అధ్యయనం చేయాలని అధికారులకు కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా అదేశాలు జారీ చేశారు. హైకోర్టుకు కావాల్సిన స్థలం కోసం వసతుల అధ్యయనం చేశారు. అన్ని వసతులు ఉండే స్థలం కోసం అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు అనంతరం జిల్లా కలెక్టర్‌కు అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. కాగా.. శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఈనాటిది కాదు. స్వాతంత్ర్యానికి పూర్వమే 1937 నుంచి సీమ ప్రజల హృదయాల్లో ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా - మిగతా3లో



# బడ్జెట్‌కు అంతా రెడీ!

- రేపు పార్టమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న మంత్రి నిర్మల సీతారామన్
- మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు
- వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన
- ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషణ
- సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం



# చట్టానికి ఎవరూ అతీతులు కారు

- మహిళా ఐపీఎస్ దంపతుల కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు..!
- ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలి
- ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచన
- ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నాం



# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

- పునరుద్ధరణకే ప్రాధాన్యం : కేంద్ర మంత్రి కుమారస్వామి
- 2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారు
- కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోం
- ఉక్కు ఉత్పత్తిలో చైనా మొదటి స్థానంలో ఉండగా.. రెండో స్థానంలో భారతదేశం ఉంది
- 3 నెలల్లో కార్మికుల సమస్యలకు పరిష్కారం

**అమరావతి**

విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఏర్పడ్డ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ జరుగదని కేంద్ర ఉక్కు గనులశాఖ మంత్రి కుమారస్వామి మరోసారి స్పష్టం చేశారు. ప్లాంట్‌ను పునరుద్ధరించడమే ధ్యేయంగా ముందుకు వెళు_న్నామని వెల్లడించారు. ఇటీవల కేంద్రం విశాఖ స్టీల్‌కు ప్యాకేజీ ప్రకటించిన అనంతరం తొలిసారిగా విశాఖకు వచ్చిన మంత్రి కుమారస్వామితో పాటు మరో - మిగతా3లో

# అమల్లోకి

# వాట్సప్ గవర్నెన్స్

**దేశంలోని మొదటి సారిగా 'మన మిత్ర' పేరుతో శ్రీకారం**

**ఈ 95523 00009 వాట్సప్ నంబర్‌తోనే సర్టిఫికెట్లు పొందవచ్చు**

**తొలి విడతగా అందుబాటులోకి 161 రకాల సేవలు**

**లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్**

**అమరావతి**

దేశంలో తొలిసారిగా 'మన మిత్ర' పేరుతో ఏపీ ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ కు శ్రీకారం చుట్టింది. ఈ సేవలను ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. దీనికోసం అధికారిక వాట్సప్ నంబర్ 95523 00009ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఆ ఎకౌంట్‌కు వెరిఫైడ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంది. పౌరసేవలు అందివ్వడంతో పాటు ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వీలుగా వాట్సప్ గవర్నెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. తొలి దశలో మొత్తం 161 రకాల పౌర సేవలను ప్రభుత్వం అందించనుంది. రెండో విడతలో మరిన్ని సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. తొలి విడతలో దేవాదాయ, ఇంధన, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల్లో ఈ సేవలు మొదలవుతాయి. వాట్సప్ సేవలతో ధ్రువపత్రాల కోసం పౌరులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి - మిగతా3లో





## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు

- ఎక్స్ వేదికగా ఆరోపణలు చేసిన అతిషి
- బీజేపీ చేసిన తప్పులను మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శ
- అతిషి ఆరోపణలను తోసిపుచ్చిన ఎన్నికల సంఘం

## మహాకుంభమేళలో అగ్నిప్రమాదం

- మహాకుంభమేళాలో అగ్ని ప్రమాదం జరగడం ఇది రెండోసారి.
- జనవరి 19న తొలి అగ్నిప్రమాదం
- ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట జరిగిన మరుసటి రోజే భారీ అగ్నిప్రమాదం
- మొత్తంగా మహాకుంభమేళా ప్రారంభైన నాటి నుంచి మూడు అవాంఛనీయ ఘటనలు



# మహాకుంభమేళలో అగ్ని ప్రమాదం



**లక్నో :** ప్రయాగ్‌రాజ్ నుంచి బ్రేకింగ్ న్యూస్. మహాకుంభమేళా ప్రాంతంలోని సెక్టార్-22లో మంటలు చెలరేగాయి. అనేక టెంట్‌లు దగ్ధమవుతున్నాయి. అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు యత్నాలు కొనసాగుతున్నాయి. మంటలు చెలరేగిన స్థలంలో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం లేదు. సీనియర్ అధికారులు కూడా సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, అగ్ని ప్రమాదానికి కారణమేమిటి? అన్నది ఇంకా క్లియర్‌గా తెలియలేదు. జనవరి 19వ తేదీ కూడా గ్యాస్ సిలిండర్స్ పేలి కుంభమేళాలో అగ్ని ప్రమాదం జరిగింది.మౌని అమావాస్య సందర్భంగా బుధవారం తెల్లవారుజామున తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. ఇందులో 30 మంది మరణించినట్లు యూపీ ప్రభుత్వం ప్రకటించింది. పలువురు భక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. కుంభమేళాలో తొక్కిసలాటపై ప్రస్తుతం విచారణ జరుగుతుండగా.. యూపీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్య ఘాట్‌ల దగ్గర రద్దీ తగ్గించేందుకు ఐదు కీలక మార్పులు చేశారు సీఎం యోగి. కుంభమేళా జరుగుతున్న ప్రాంతాన్ని ఫిబ్రవరి 4 వరకు 'నో వెహికల్' జోన్‌గా ప్రకటించారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు రోడ్లను వన్ వేగా మార్చారు. వీవీఐపీ పాస్‌లను రద్దు చేశారు. స్పెషల్ పాస్‌లు ఉన్నప్పటికీ అనుమతించడంలేదు.. ప్రయాగ్‌రాజ్ చుట్టుపక్కల జిల్లాల నుంచి వస్తున్న వాహనాలను సరిహద్దుల్లోనే నిలిపివేశారు. రోడ్డుపై విక్రయించుకునే చిరు వ్యాపారులను ఖాళీ ప్రదేశాల్లోకి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని సీఎం యోగి ఆదేశించారు. కుంభమేళాకు వచ్చే వారిని అడ్డుకోవద్దని కోరారు. పోలీసులు పెట్రోలింగ్‌ను పెంచాలని, కుంభమేళా నుంచి భక్తులు తిరిగి వెళ్లే మార్గాలలో అడ్డంకులు లేకుండా చూడాలని ఆదేశించారు. కుంభమేళాకు వచ్చిన భక్తులు వారణాసి, అయోధ్య, చిత్రకూట్, మీర్జాపూర్‌లను కూడా సందర్శిస్తుండటంతో ఆయా ప్రాంతాల్లోనూ నిఘా పెంచాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ఢిల్లీలో యమునానదే ఎన్నికల అంశం



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ విజయం సాధించింది. ఇదే ఊపులో పంజాబ్ లోనూ గెలుపును సొంతం చేసుకుంది. ఐతే ఇప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ త్వరలో జరిగే ఎన్నికల్లో గెలిచి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంలో దూకుడు మొదలుపెట్టింది. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో హుందాగా మాట్లాడతాడని పేరుపొందిన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఈసారి ఎందుకో లైన్ తప్పినట్టు కనిపిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో తన పార్టీ చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక.. పక్క రాష్ట్రమైన హర్యానాపై తీవ్రమైన విమర్శలు చేశారు.. హర్యానాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సంచలన విజయం సాధించింది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాయబ్ సింగ్ కొనసాగుతున్నారు. అయితే హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహించే యమునా నదిలో హర్యానా ప్రభుత్వం ప్రమాదకరమైన కలుషితాలను కలుపుతోందని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. దీంతో ఒకసారి గా రాజకీయంగా దుమారం చెలరేగింది. అరవింద్ ఆస్థాయిలో ఆరోపణలు చేయడంతో.. దానిని తిప్పికొట్టడానికి హర్యానా ముఖ్య మంత్రి నాయబ్ సింగ్ రంగంలోకి దిగారు. వెంటనే యమునా నదిలోకి దిగి నీటిని తాగి.. కేజ్రీవాల్ కు షాక్ ఇచ్చారు. " యమునా నదిలో విషపూరిత వ్యర్థాలను కలుపుతోందని మా ప్రభుత్వం మీద అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేశారు. నేను ఇప్పుడు ఆ నీటిని తాగాను. ఆరోపణలు చేసిన వ్యక్తి తదుపరిగా ఏం మాట్లాడతారో నేను చూడాలని భావిస్తున్నానని" నాయబ్ సింగ్ వ్యాఖ్యానించారు.యమునా నదిలో హర్యానా ప్రభుత్వం విషపూరిత పదార్థాలు కలుపుతోందని కేజ్రీవాల్ ఆరోపించిన నేపథ్యంలో.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పందించారు. "అరవింద్ చేసిన ఆరోపణలు దేశానికే అవమానకరం.. హర్యానాలో ఉన్న ప్రజల బంధువులు ఢిల్లీలో నివసిస్తున్నారు. అలాంటిది సొంత ప్రజలు తాగే నీళ్లల్లో విషం ఎందుకు కలుపుతారు. యమునా నదిలో నీటిని న్యాయమూర్తులు, దౌత్యవేత్తలు, పేద ప్రజలు తాగుతున్నారు. ఆ నీటిని నేను కూడా తాగుతున్నాను. అలాంటిది హర్యానా ప్రభుత్వం యమునా నీటిలో విషాన్ని ఎందుకు కలుపుతుందని" ప్రధాని ప్రశ్నించారు. మరోవైపు యమునా నదిలో విష పదార్థాలు కలుపుతోందని హర్యానా ప్రభుత్వంపై అరవింద్ కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన నేపథ్యంలో.. సోనే పాట్ ప్రాంతంలో బిజెపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు అరవింద్ కేజ్రీవాల్ పై కేసు నమోదు చేశారు. మరి ఇప్పటికైనా ఈ వివాదం ముగుస్తుందో? లేక ఇంకా కొనసాగుతుందో? వేచి చూడాల్సి ఉంది.

# బడ్జెట్‌కు అంతా రెడీ!



**న్యూఢిల్లీ :** ఫిబ్రవరి ఒకటోతేదీన కేంద్ర బడ్జెట్‌లో వేతన జీవులకు గుడ్‌న్యూస్ వస్తుందా? ఇప్పుడే ఢిల్లీ నుంచి మన గల్లీదాకా ఇదే ఇంట్రస్టింగ్ న్యూస్ ఇదే. మధ్యతరగతిపై ధరలభారాన్ని తగ్గించి, వినిమయాన్ని పెంచేందుకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కసరత్తు చేస్తున్నారు. ఏడాది మీ వేతన సంపాదన 10లక్షల వరకు ఉంటే మీరు ఇన్‌కమ్ ట్యాక్స్ పరిధిలోకి రాకపోవచ్చు. అదే సందర్భంలో వార్షికాదాయం 15 నుంచి 20 లక్షల రూపాయలు ఉన్నవారికి 25 శాతం ట్యాక్స్ విధించే యోచన కూడా చేస్తున్నారు. ఈ రెండు నిర్ణయాలను బడ్జెట్‌లో ప్రకటిస్తే, సర్కారీ ఖజానాపై 50వేల కోట్ల నుంచి నుంచి లక్ష కోట్ల రూపాయల భారం పడుతుందని లెక్కలు కూడా తీశారు. మొత్తానికి కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతారకైతే ఏడాదికి ఏడు లక్షల రూపాయల వరకు ఆదాయం ఉన్నవారు ట్యాక్స్ పరిధిలోకి రారు. ఈ పరిమితిని 10 లక్షల రూపాయల పెంచే సాధ్యాసాధ్యాలను లెక్కలమంత్రి అన్వేషిస్తున్నారు. దేశంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించనున్నారు. బడ్జెట్ సమయంలో, ప్రజలు స్టాక్ మార్కెట్‌పై కూడా నిఘా ఉంచారు. మన కేంద్రబడ్జెట్.. ఎన్నో ఆశలు.. మరెన్నో అంచనాలు.. ఇంకెన్నో సంకేతాలతో బడ్జెట్ 2025 రాబోతోంది. ఏ రంగానికి ఎంత కేటాయిస్తారో ఇప్పటికే నిపుణులు ఓ అంచనాకొస్తున్నారు. ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం చాలా ముఖ్యమైన మార్పుల దిశగా పయనించవచ్చని తెలుస్తోంది. సంవత్సరంలో అడుగుపెట్టిన తర్వాత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్సైంది. రెండు విడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు కొనసాగనున్నాయి. రెండో విడత సమావేశాలను దాదాపు నెల రోజుల విరామం తర్వాత మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు నిర్వహించనున్నారు.మొదటి విడత సమావేశాల తొలిరోజు జనవరి 31న లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగిస్తారు. ఇక ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. 2025-26కు సంబంధించి కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. నిర్మల సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం వరుసగా ఇది 8వసారి. ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో ఎన్డీయే సర్కారు మూడోసారి అధికారంలోకి వచ్చాక ప్రవేశపెడుతున్న పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే కావడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ బడ్జెట్‌పై కేంద్రం ఇప్పటికే కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.పార్లమెంట్ సెషన్ మధ్యలోనే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాలు వెలువడనుండటంతో ఈ సమావేశాలపై మరింత ఆసక్తి నెలకొంది. ఫిబ్రవరి 5న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా, బడ్జెట్‌లో ఢిల్లీ కేంద్రంగా ఎలాంటి ప్రకటనలు చేయకూడదని.. ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇక ఈ ఏడాది కొన్ని రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో వాటికి పెద్దపీఠ వేసే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరలో బీహార్ ఎన్నికలు జరగనున్నందున, రెండు మిత్రపక్షాలు జనతాదళ్, లోక్ జనశక్తి పార్టీ రెండూ రాష్ట్రానికి కీలకమైన ప్రకటనల కోసం ఆశిస్తున్నాయి. అలాగే.. బడ్జెట్ పై ఆశలు పెట్టుకున్న వేతన జీవులు, రైతులు, కార్మికులు.. కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెబుతుందని ఎదురుచూస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ పరిమితి పరిధిని కూడా కేంద్ర ప్రభుత్వం పెంచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తారన్న చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రైతుల నుంచి కొన్ని డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎస్‌పీపై కేంద్రం ఈదఫా బడ్జెట్‌లో తీపికబురు చెబుతుందన్న ఆశతో రైతాంగం ఉంది. ఈసారి కేంద్రబడ్జెట్ రైతుసంక్షేమంగా ఉండొచ్చని విశ్లేషణలు వస్తున్నాయి. ఈనేపథ్యంలో బడ్జెట్ పై ఎన్నో ఆశలు పెట్టుకుంది రైతాంగం. అన్నదాత ఆదాయాన్ని పెంచడంతో పాటు అనేక కీలకాంశాలు బడ్జెట్‌లో ఉండబోతున్నాయని తెలుస్తోంది. జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఇది ఉఆఖకి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది.మరోవైపు దేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎస్ఎంపీ కనీస మద్దతు ధరకోసం పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో వేలాదిమంది రైతులు నిత్యం నిరసనలు జరుపుతున్న పరిస్థితి. ప్రభుత్వం కనీస మద్దతు ధరకి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని రైతులు కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. బడ్జెట్ నేపధ్యంలో అందరి దృష్టి ఇప్పుడు ఓఖపైనే ఉంది. అలాగే రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలని కోరుతున్నారు. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలని? కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.రైతు డిమాండ్లపై కేంద్రం ఇప్పటికే దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితికి సంబంధించికూడా గుడ్‌న్యూస్ కేంద్రం చెప్పనుందని టాక్. కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా అందించే రుణ పరిమితిని రూ.5లక్షలకు పెంచే అవకాశం ఉంది., రైతులకు ఆపన్న హస్తంగా ఉంటోంది కిసాన్ క్రెడిట్ కార్డ్ . ఈ కార్డు ద్వారా రైతులకు రుణాన్ని పలు దఫాలుగా ఇస్తారు. ప్రస్తుతం ఈ పరిమితి రూ.3 లక్షలుగా ఉంది. అయితే రాబోయే బడ్జెట్ లో ఈ లిమిట్ ను మరో 2 లక్షలు పెంచి మొత్తం 5 లక్షలుగా నిర్ణయించే ఆలోచనలు చేస్తున్నట్టు సమాచారం. ఇది రైతులకు చాలా ఉపయోగపడనుంది. మరీ ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు ఎంతో సహాయపడుతుంది. దీని ద్వారా గ్రామాల ఆర్థిక వ్యవస్థలోనూ అభివృద్ధి పెరుగుతుంది.వ్యవసాయరంగం అభివృద్ధికి ప్రభుత్వం గత ఏడాది కంటే 15 శాతం అధికంగా రూ.1.75 లక్షల కోట్లు కేటాయించవచ్చని అంచనా. దేశంలో వ్యవసాయోత్పత్తుల సరఫరాను పెంచడంతో పాటు ఎగుమతులపై ఎక్కువ ప్రాధాన్యతను బడ్జెట్ లో ఆలోచించవచ్చు. 2030 నాటికి కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను 50 బిలియన్ డాలర్ల నుంచి 80 బిలియన్ డాలర్లకు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక వేతనజీవులూ.. మీకోసమే ఈ వార్త. కేంద్ర బడ్జెట్ అనగానే, మనకేమీ ఉండదని రొటీన్‌గా అనుకోకండి. ఏమో గుర్రం ఎగరావచ్చు అనుకోండి. ఎందుకంటే, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ధమాకా న్యూస్ రెడీ చేస్తున్నారు. బడ్జెట్‌కు ముందే హల్వా టేస్ట్.. మనం కూడా చూడొచ్చని ఢిల్లీ నుంచి కథనాలు గుప్పుమంటున్నాయి. వాస్తవానికి ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రవేశపెట్టే బడ్జెట్లలో మధ్యతరగతికి ఇన్‌కమ్‌ట్యాక్స్ విషయంలో పెద్దగా గుడ్‌న్యూస్‌లు ఉండవు. కానీ దేశంలో ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి.

## ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఫిబ్రవరి 4 వరకు కుంభమేళాకు బస్సులు రద్దు



**భువనేశ్వర్:** ఒడిశా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. మహా కుంభమేళా కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు రద్దు చేసింది. అనివార్య పరిస్థితుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఒక ఉత్తర్వులో పేర్కొంది. మహా కుంభమేళా, అయోధ్యకు వెళ్లే ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను ఫిబ్రవరి 4 వరకు తక్షణమే రద్దు చేస్తున్నట్లు ఒడిశా ఆర్టీసీ తెలిపింది. తాజా అప్‌డేట్‌ను అధికారిక వెబ్‌సైట్, సోషల్ మీడియాలో సమాచారం ఇస్తామని పేర్కొంది. ఈ మేరకు గురువారం ఒక నోటీస్‌ను జారీ చేసింది. అయితే ఫిబ్రవరి 26 వరకు మహా కుంభమేళాకు ప్రత్యేక బస్సు సర్వీసులు నిర్వహించాలని గతంలో నిర్ణయించింది. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. అయితే మౌని అమావాస్య సందర్భంగా త్రివేణి సంగమం వద్ద తోపులాట జరిగింది. ఈ సంఘటనలో 30 మంది భక్తులు మరణించారు. 60 మందికిపైగా గాయపడ్డారు. పలువురి జాడ కనిపించడంలేదు. అలాగే అగ్నిప్రమాదాలు వంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ఆ రాష్ట్రం నుంచి భక్తుల రద్దీని తగ్గించేందుకు మహా కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేసింది.

## ఢిల్లీలోని పంజాబ్ సీఎం ఇంట్లో సోదాల కోసం పోలీసులు వచ్చారు



ఢిల్లీలోని పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌మాన్ సింగ్ నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు వచ్చారంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో సోదాల కోసం పోలీసులు రావడం ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శలకు దారితీసింది. ముఖ్యమంత్రి నివాసంలో సోదాలు చేసేందుకు పోలీసులు రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న తప్పులను, ఆ పార్టీ నేతలను మాత్రం పోలీసులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. బీజేపీ నేతలు పట్టపగలు డబ్బు, పాదరక్షలు వంటి వస్తువులు పంచుతూ ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నా పోలీసులు వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రజలు ఎన్నుకున్న నాయకుడి ఇంటిపైకి మాత్రం సోదాల కోసం రావడం దారుణమని అన్నారు. అయితే, ఈ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. పంజాబ్ ముఖ్యమంత్రి నివాసంలో ఎలాంటి సోదాలు నిర్వహించలేదని స్పష్టం చేసింది. ఈ అంశంపై రిటర్నింగ్ అధికారి ఓపీ పాండే మాట్లాడుతూ, అక్కడ నగదు పంపిణీపై ఫిర్యాదు అందిందని తెలిపారు. దీంతో, తాము అక్కడకు వెళ్లి విచారణ చేసి వెనక్కి వచ్చామని తెలిపారు. సీవిజిల్ యాప్ ద్వారా తమకు ఫిర్యాదు అందిందని వెల్లడించారు.

## చట్టానికి ఎవరూ అతీతులు కారు



దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఓ కేసు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. భార్య భర్తల మధ్య జరిగిన వివాదం కేసు విచారణ సమయంలో సుప్రీంకోర్టు ఇలా స్పందించింది. సదరు వ్యక్తి తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. సదరు మహిళ ఐపీఎస్ అధికారి కావడంతో తన క్లయింట్ కావడంతో ఎప్పుడూ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని కోర్టుకు తెలిపారు. దాంతో జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్ బెంచ్ స్పందిస్తూ.. 'దేశంలో ఎవరూ చట్టానికి అతీతులు కారు' అని పేర్కొంది. ఇరుపక్షాలు కూర్చొని చర్చల ద్వారా వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నించాలని సూచించింది. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని.. సదరు వ్యక్తి వ్యాపారవేత్త అని, ఆమె ఐపీఎస్ అధికారిని అని పేర్కొన్న కోర్టు.. ఇద్దరు కోర్టు సమయాన్ని వృథా చేసే బదులు ఇద్దరూ కూర్చొని వివాదానికి ముగింపు పలకాలని సూచించింది. ఎవరైనా బాధితులుగా మారితే.. వారిని రక్షించేందుకు తాము ఉన్నామని తెలిపింది. సదరు వ్యాపారవేత్త తరఫున న్యాయవాది మాట్లాడుతూ తన క్లయింట్‌తో పాటు తండ్రిపై ఐపీఎల్ మహిళా అధికారి కేసు దాఖలు చేసిందని.. దాంతో ఇద్దరూ జైలు పాలయ్యారని తెలిపారు. జూన్, 2022లో అలహాబాద్ హైకోర్టు ఉత్తర్వుల్లో ఆ వ్యక్తి తల్లిదండ్రులపై నమోదైన క్రిమినల్ కేసును త్వరగా ముగించాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా ఐపీఎస్ అధికారి సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు. విచారణ సందర్భంగా ఐపీఎస్ అధికారి పోలీస్ సర్వీస్‌లో చేరిన సమయంలో తనపై ఎలాంటి కేసు నమోదు కాలేదని తప్పుడు సమాచారం అందించారని.. ఆ సమయంలో మహిళా అధికారిపై రెండు కేసులు నమోదైనట్లుగా డిఫెన్స్ న్యాయవాది ఆరోపించారు. దీనిపై ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. 'మీ ప్రాణాలను కాపాడుకోవడం కోసం కంటే మహిళా అధికారి తన ఉద్యోగాన్ని ఎలా కోల్పోతారనే దానిపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లుగా కనిపిస్తోంది. కానీ, మహిళా అధికారి జీవితాన్ని నాశనం చేసే క్రమంలో మీ సొంత జీవితం కూడా నాశనం అవుతుంది' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళా అధికారి ఏదైనా తప్పు చేసి ఉంటే హెూం మంత్రిత్వశాఖ చర్యలు తీసుకుంటుందని ధర్మాసనం పేర్కొంది. కేసు విచారణను రెండువారాలకు వాయిదా వేసింది.

## డొనాల్డ్ ట్రంప్ కాల్స్

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యాం అమెరికా అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేసిన డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని నరేంద్రమోదీ జనవరి 27న ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని మోదీ స్వయంగా ఎక్స్‌లో షేర్ చేసుకున్నారు. ఇప్పుడు వైట్‌హౌస్ కూడా కీలక ప్రకటన చేసింది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన రిపబ్లిక్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. 47వ అధ్యక్షుడిగా జనవరి 20న ప్రమాణం చేశారు. ఆయన బాధ్యతలు చేపట్టిన వెంటనే కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జన్మతః పౌరసత్వం రద్దు చేశారు. అక్రమంగా అమెరికాలో ఉంటున్నవారిని స్వదేశాలకు పంపిస్తున్నారు. ఇక అనేక నిర్ణయాలతో దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఐరన్ డోమ్ నిర్మాణానికి కూడా ప్రతిపాదన చేశారు. ఈ క్రమంలో వారం తర్వాత అమెరికా కొత్త అధ్యక్షుడికి భారత ప్రధాని నరేంద్రమోదీఫోన్ చేశారు. కీలక అంశాలపై చర్చలు జరిపారు. ట్రంప్ 2.0 అడ్మినిస్ట్రేషన్‌లో అమెరికా?భారత్ సంబంధాలు మరింత బలపడతాయని మోదీ ఆకాంక్షించారు. రెండోసారి యూఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శ్రేయస్సు, శాంతితోపాటు భద్రత కోసం కృషి చేస్తామని చెప్పారు.

# ఏపీలో భారీ పెట్టుబడులకు పచ్చజెండా

-మొదటిపేజీ తరువాయి

సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ఎప్పటికప్పుడు సమీక్షించి త్వరితగతిన ఫలితాలు చూపించాలన్నారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి తెలిపారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

రూ.2 వేల కోట్లతో అనంతపురంలో 400 మెగావాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు టాటాపవర్‌కు పచ్చజెండా ఊపారు. కాకినాడలో ఫెర్టిలైజర్ ప్లాంట్ విస్తరణకు కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌కు అనుమతి లభించింది. రూ.1535 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఐపీబీ ఆమోదించింది. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా అలెప్‌కు రూ.305 కోట్లతో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు అనుమతి లభించింది. కొప్పర్తి ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్ లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆమోదం పడింది. పెట్టుబడులు త్వరితగతిన గ్రౌండ్ అయ్యేలా అధికారులు ట్రాకింగ్ చేయాలని సీఎం సూచించారు. దావోస్‌లో ఆసక్తి చూపిన డీపీ వరల్డ్, ఏపీ ముల్లర్ మార్స్క్ వంటి సంస్థలతో సంప్రదింపులు జరపాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు.



గత రెండు సమావేశాల్లో ఆమోదం పొందిన ప్రాజెక్టుల స్థితిగతులపైనా ఈ సమావేశంలో చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతర చర్చల ద్వారా సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సీఎం సూచించారు. అధికారులు, మంత్రులు పెట్టుబడులను ట్రాక్ చేయడం ద్వారా త్వరితగతిన ఫలితాలు చూపించాలని తెలిపారు. తీవ్రమైన పోటీ నెలకొన్న నేటి పరిస్థితుల్లో ఫలితాలు రావాలంటే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్ర స్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష చేయాలని ప్రధాన కార్యదర్శికి సీఎం సూచనలు చేశారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థల నుంచి, జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రసక్తే లేదు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి శ్రీనివాస వర్మకు ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టు నుంచి ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇద్దరు మంత్రులు, ఎంపీలు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శించారు.

దాదాపు నాలుగు గంటలకు పైగా సంబంధిత అధికారులు, కార్మికులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించి ప్యాకేజీతో ప్లాంట్ సమర్థ నిర్వహణ అనే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి కుమార స్వామి మాట్లాడారు.

2030లోపు విశాఖ ప్లాంట్ 300 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సాధించాలని ప్రధాని నరేంద్ర మోదీ తమకు లక్ష్యంగా నిర్దేశించారని వివరించారు. ప్రస్తుతం 35వేల కోట్ల అప్పులుగా ఉన్న ప్లాంట్‌ను పరిరక్షించేందుకు తాము అధికారంలోకి రాగానే రెండు విడతలుగా ఆర్థిక సహాయం అందజేసామన్నారు. జులైలో ప్లాంట్‌ను సందర్శించిన తరువాత ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయడం లేదని, పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటామన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు.

**రూ. 11,440 కోట్లు ప్యాకేజీ**

మొదటి, రెండు విడతలుగా విడుదల చేసిన నిధులతో బ్లాస్ట్ ఫర్నేస్ మొదలు పెట్టాం , దీంతో ఉద్యోగులు, కార్మికులు సమర్థవంతంగా పనిచేయడంతో కేంద్రం మరో రూ. 11,440 కోట్లు ప్యాకేజీ ఇచ్చింది. ఇచ్చిన నిధులను ఏ విధంగా ఖర్చు చేసి స్టీల్ ప్లాంట్‌ను ముందుకు తీసుకెళ్లడానికి గురువారం సందర్శించామని తెలిపారు. వచ్చే జూన్, జులైలో మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.



**కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోం**

ఈ సంవత్సరాంతంలోగా ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కార్మికుల ప్రయోజనాలకు ఎలాంటి భంగం కలిగించబోమని అన్నారు. ప్లాంట్‌ను ఎలాగైనా పరిరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. సెయిల్‌లో కలపడమా, ప్రభుత్వ పరంగా నడపడమా అనేది భవిష్యత్‌లో తెలుస్తుందని అన్నారు.

**చంద్రబాబు, లోకేష్‌లపై ప్రశంసలు**

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లపై కేంద్రమంత్రి కుమారస్వామి ప్రశంసల వర్షం కురిపించారు. ఆంధ్ర డైనమిక్ సీఎం చంద్రబాబు, యంగ్ లీడర్ లోకేష్ అని అభివర్ణించారు. ఎన్నో సార్లు స్టీల్ ప్లాంట్ విషయంపై తనతో వారు చర్చించారని చెప్పారు. ప్లాంట్‌ను ఎలా పరిరక్షించాలనే అంశంపై ఎన్నోసార్లు తనతో మాట్లాడారని కేంద్రమంత్రి కుమారస్వామి గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కలిసి విశాఖ ప్లాంట్ పరిరక్షణ కోసం ప్రయత్నాలు చేశారని గుర్తుచేశారు. చివరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందరి విజ్ఞప్తి మేరకు ప్యాకేజీకి అంగీకరించారని ని కేంద్రమంత్రి కుమారస్వామి తెలిపారు.

## అమల్లోకి వాట్సప్ గవర్నెన్స్




-మొదటిపేజీ తరువాయి

పలకనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని పౌరులకు చేరవేయాలంటే ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశాలు పంపిస్తుంది. ఒకేసారి కోట్ల మందికి ఈ సమాచారం చేరుతుంది. వరదలు, వర్షాలు, విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతులు, వైద్యారోగ్య, వ్యవసాయ, అత్యవసర, పర్యాటక, మౌలిక వసతుల అభివద్ధి సమాచారం వంటివి అందిస్తారు. ప్రజలు వినతులు, ఫిర్యాదులు ఇవ్వాలనుకుంటే.. ఈ వాట్సప్ నంబర్‌కు మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ వస్తుంది. అందులో పేరు, ఫోన్ నంబర్, చిరునామా తదితరాలు పొందుపరిచి, వారి వినతిని టైప్ చేయాలి. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తమ వినతి పరిష్కారం ఎంత వరకూ వచ్చింది? ఎవరి వద్ద ఉంది అనేది పౌరులు తెలుసుకోవచ్చు. ఎలాంటి సమస్యనైనా ఇక్కడ విన్నవించొచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అర్హతలు, ఆయా పథకాల ద్వారా కలిగే లబ్ధి తదితర అంశాలన్నింటి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి, తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. మీకు కావాల్సిన ప్రదేశాన్ని ఎంపిక చేసుకుని.. టికెట్లు, వసతి సహా అన్నీ బుక్ చేసుకోవచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్లు, వసతి బుక్ చేసుకోవడం, విరాళాలు పంపటం వంటివి చేయొచ్చు. అదేవిధంగా ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్.. ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు వాట్సప్ ద్వారా పొందవచ్చు. ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కి చేసిన దరఖాస్తుల స్టేటస్ తెలుసుకోవచ్చు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నుల వంటివి ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించవచ్చు. ట్రేడ్ లైసెన్సులు, రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డులు, వివిధ సర్టిఫికెట్లు పొందవచ్చు. ఏపీఎస్ఆర్టీసీ టికెట్ బుకింగ్, క్యాన్సిలేషన్, జర్నీ రిమైండర్, ట్రాకింగ్ సర్వీసు, సర్వీసు, రిఫండ్, ఫీడ్‌బ్యాక్ తదితర సేవలు దీని ద్వారా పొందవచ్చని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు దిశగా ముందడుగు




-మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలుగా స్వప్నంగానే మిగిలిపోయింది. కర్నూలులో 'హైకోర్టు బెంచ్' ఏర్పాటు చేస్తాం అంటూ 'ప్రజాగళం' సభలో చంద్రబాబు హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే కసరత్తు ప్రారంభించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌కు కూటమి ప్రభుత్వం లేఖ రాసింది. ఏపీ హైకోర్టు శాశ్వత బెంచ్‌ను కర్నూలులో ఏర్పాటు చేస్తూ కేంద్రానికి తీర్మానం పంపడంపై శాసనసభలో ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లోకాయుక్త , స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ లాంటివి కూడా కర్నూలులో ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది.


## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సంచలన లేఖ..




**విజయవాడ:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. రేపటి నుంచి ప్రారంభం అయ్యే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రత్యేక హోదాపై పట్టుబట్టాలని డిమాండ్ చేశారు. హోదానే రాష్ట్ర అభివృద్ధికి సంజీవని... హోదాతోనే సంపద సృష్టి అని తెలిపారు. ఏపీ అప్పుల్లో ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని.. హోదాతోనే సంపద సృష్టి జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కోసం కేంద్రం వద్ద దేహి అని ప్రాధేయపడవద్దని చెప్పారు. హోదా ఉంటే కేంద్రమే 30 శాతం నిధులు రాష్ట్రానికి ఇవ్వాల్సి ఉంటుందని ఇప్పటికైనా తెలుసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల కోసం దావోస్‌ల చుట్టూ తిరగడం కాదని.. హోదాతో రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడతాయని గ్రహించాలని అన్నారు. పరిశ్రమలకు భారీగా రాయితీలు, వందశాతం ఎక్సైజ్ డ్యూటీ మినహాయింపు ఉటుందని చెప్పారు. వందశాతం ఇన్ కం టాక్స్ రాయితీలు ఉండటంలో పరిశ్రమలు రెక్కలు కట్టుకొని రాష్ట్రానికి వస్తాయని,, దీంతో లక్షల్లో ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పుకొచ్చారు. పన్ను రాయితీలతో అన్ని వస్తువుల ధరలు తగ్గుతాయని చెప్పారు. సగం ధరకే విద్యుత్ పంపిణీ జరుగుతుందన్నారు. ఇప్పటికే హోదా సాధించుకున్న రాష్ట్రాల్లో పరిశ్రమల అభివృద్ధి 400 రెట్లుగా ఉందని గుర్తుచేశారు. ఇన్ని లాభాలు హోదాతో సాధ్యం అవుతుంటే.. వెయ్యి కిలోమీటర్ల సముద్ర తీర ప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఉంటే.. ఎంత అభివృద్ధి అవుతుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదని అన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసహరించుకోవాలని అన్నారు. కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషించే అవకాశం మీకు ఉన్నప్పుడు.. రాష్ట్రానికి ప్రత్యేక హోదా అడగడానికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న మోదీ.. రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నెల 31 నుంచి జరుగుతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి ఎంపీలు తమ గళం విప్పాలని అన్నారు. పదేళ్లు హోదా ఇస్తామని ఇచ్చిన మాట మీద ప్రధాని మోదీని నిలదీయాలని చెప్పారు. హోదా ఇవ్వకపోతే కేంద్రానికి ఇచ్చిన మద్దతును తక్షణం ఉపసంహరించుకోవాలని కోరారు. లేకుంటే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని వైఎస్ షర్మిల హెచ్చరించారు.

# నామినేటెడ్ పోస్టులకు కండిషన్స్

**విజయవాడ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోయింది. ఇప్పటికే రెండు విడతల్లో దాదాపు 80 పోస్టులను భర్తీ చేసిన సీఎం చంద్రబాబు..ఇప్పుడు మిగిలిన నామినేటెడ్ పోస్టులు, పార్టీ పదవుల భర్తీపై ఫోకస్ పెట్టారు. జూన్‌లోపు ప్రభుత్వంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.ఇతర పార్టీల నుంచి నిన్న మొన్న వచ్చి చేరిన వారి కంటే ఎప్పటి నుంచో పార్టీలో ఉండి పనిచేసిన వారిని నేతలు ప్రోత్సహించాలన్నారు. మొదటి నుంచి పార్టీని నమ్మకున్న వారికే పదవులు దక్కేలా చూడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదేనని తేల్చిచెప్పారు. 214 మార్కెట్ కమిటీలు, 11వందల ట్రస్ట్ బోర్డులు ఉన్నాయని, రానున్న రోజుల్లో ఈ నియామకాలు పూర్తి చేస్తామన్న చంద్రబాబు..పదవి పొందినవాళ్ల రెండేళ్ల పనితీరుపై సమీక్ష చేస్తామని..పనితీరు ఆధారంగా మళ్లీ నిర్ణయాలు, భవిష్యత్ అవకాశాలు ఉంటాయని వివరించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల నియామకంపై ఎమ్మెల్యేలు సరైన ప్రతిపాదనలు పంపాలని సూచించారు చంద్రబాబు. వ్యవసాయ మార్కెట్ కమిటీలు, దేవాలయ కమిటీల్లో పదవి ఆశిస్తున్న వాళ్లు పార్టీ..క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ విభాగాల్లో సభ్యులుగా ఉండాలన్నారు. కష్టపడిన కార్యకర్తలు, నాయకులకు న్యాయం చేసేలా నామినేటెడ్ పదవులు ఇస్తామని హామీ ఇచ్చారు చంద్రబాబు.టీడీపీ ముఖ్య నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, పార్టీ ఇంఛార్జ్‌లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం. టీడీపీ సభ్యత్వ నమోదులో బాగా చేసిన వారికి పదవుల్లో ప్రోత్సాహం ఇస్తామన్నారు. ఇక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు సీఎం. ఎమ్మెల్యేలం..ఎంపీలం అయిపోయాం కాబట్టి ఇక కార్యకర్తలతో పనిలేదని అనుకోవద్దని.. కష్టపడిన క్యాడర్, లీడర్‌కు న్యాయం జరిగేలా నామినేటెడ్ పదవులు భర్తీ ఉండాలన్నారు.ఇప్పటికే రెండు విడతల్లో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది కూటమి సర్కారు. అయితే ఆ రెండుసార్లు కూడా..కొందరికి అవకాశం దక్కలేదు. ప్రధానంగా టీడీపీ నుంచి చాలామంది ఆశావహులు ఉన్నారు. ఎన్నికల సమయంలో సీట్లు వదులుకుని..పార్టీ కోసం త్యాగం చేసినవారిలో చాలామంది నామినేటెడ్ పోస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా సహా..దేవినేని ఉమా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వంటివారు వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. వీరికితోడు నెల్లూరు జిల్లాకు చెందిన మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి కూడా..అనంతపురం జిల్లాకు చెందిన యామినీ బాల కుటుంబం కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది.ఇక గుంటూరుకు చెందిన మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కళ్లుకాయలు కాచేలా పదవి కోసం చూస్తున్నారు. ఈయన గత ఎన్నికల్లో టికెట్‌ను త్యాగం చేశారు. అదేవిధంగా పిఠాపురం సీటును త్యాగం చేసిన వర్మ కూడా ఈ జాబితాలోనే ఉన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా చాలామంది చంద్రబాబు చల్లటి చూపు కోసం ఎదురు చూస్తున్నారు. దాదాపుగా ఇంకా 60 కార్పొరేషన్ల పదవులను భర్తీ చేయాల్సి ఉంది. ఇందులో పలు కీలక శాఖల కార్పొరేషన్లు ఉన్నాయి. అలాగే అధికార భాషా సంఘం, సాహిత్య అకాడమీ, స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా కార్పొరేషన్, నెడ్ క్యాప్, ప్రణాళిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, కనీస వేతనాల కార్పొరేషన్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా పలు కుల సంఘాల కార్పొరేషన్ కూడా పెండింగ్‌లోనే ఉన్నాయి.ఈసారి భర్తీ చేసే పోస్టుల్లో తెలుగు యువతలో కీలకంగా పనిచేసిన నాదెండ్ల బ్రహ్మం చౌదరి పేరు ప్రధానంగా వినిపిస్తుంది. అలాగే గన్ని ఆంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, కనపర్తి శ్రీనివాసరావు, సాహెబ్, మాల్యాద్రి, దారపునేని నరేంద్ర, ఏవీ సుబ్బారెడ్డి, ప్రభాకర్ చౌదరి, సుగుణమ్మ, పరుచూరి కృష్ణ, బండారు హనుమంతరావు, గంటాగౌతమ్, పెందుర్తి వెంకటేశ్, నల్లపాటి రాము, చిరుమామిళ్ల మధు, మాజీ ఎమ్మెల్యే రామానాయుడు పదవులు ఆశిస్తున్నారు. జనసేన నుంచి కూడా అమ్మిశెట్టి వాసు, రాయపాటి అరుణ, రామకృష్ణ, బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, బీజేపీ నుంచి పాతూరు నాగభూషణం, అన్నం సతీష్, బాజీ, కోలా ఆనంద్ నామినేటెడ్ పోస్టుల రేసులో ఉన్నారుఇలా ఆశావహులు లిస్ట్ చాలా పెద్దగా ఉంది. కూటమిలోని మూడు పార్టీల నుంచి నామినేటెడ్ పోస్ట్ కోసం పోటీ పడుతున్న నేతలు..ఎవరికి ఏ కార్పొరేషన్ పదవి దక్కుతుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. అయితే ఏళ్లుగా పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలు, టికెట్ త్యాగం చేసిన లీడర్లు అయితే కార్పొరేషన్ పదవుల కంటే..ఎమ్మెల్సీ బెర్తుల కోసమే పట్టుబడుతున్నారట. ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కబోతున్నాయి. ఏ నేతలు ఎమ్మెల్సీలు కాబోతున్నారు..పార్టీ పదవుల్లో కీలక పోస్టులు దక్కించుకునేదెవరో మరికొన్ని రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది



## సంపాదకీయం

# భూతలస్వర్గం డొల్లతనం!

ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. ఆకాశాన్నంటే భవనాలు, బహుళ జాతి సంస్థలు, మంచి ఉద్యోగాలు, భారీ వేతనాలు, అద్భుతమైన జీవితంగా అమెరికా గురించి మధ్యతరగతి జీవుల ఊహలు. అక్కడి పరిస్థితులు ఈ ఊహలకు భిన్నంగా ఉన్నాయి. అక్కడి పేదరికం, సంపద కేంద్రీకరణ, అప్పులు, ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉద్యోగాల తొలగింపు ఆ దేశ వాస్తవ పరిస్థితులకు అద్దంపడుతూ దాని మేడిపండు స్వభావాన్ని వెల్లడి చేస్తున్నాయి. భూతల స్వర్గంగా ప్రచారం చేయబడుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇతర దేశాలపై ఆధారపడి కొనసాగుతున్నది. ప్రపంచంలో ఏ దేశంలో లేని సంపద అసమానతలు అమెరికాలో ఉన్నాయి. ఇది 1920 నుండి ఎన్నడూ లేనంత స్థాయిలో నేడు ఉంది. గత 30 సంవత్సరాల్లో అగ్రశ్రేణి 1 శాతం ప్రజల సంపదలో 21 ట్రిలియన్ల (1 ట్రిలియన్ లక్ష కోట్లు) డాలర్లు పెరిగితే, దిగువ సగం మంది ప్రజలు 9 వందల బిలియన్ల డాలర్ల సంపదను కోల్పోయారు. ఐరోపా కన్నా అమెరికాలో ధనిక, పేదల మధ్య అంతరం వేగంగా పెరిగిందని ఇంపీరియల్ కాలేజీ బిజినెస్ స్కూల్లో ఫైనాన్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్, అధ్యయనం ప్రధాన రచయితలలో ఒకరైన డాక్టర్ క్లారా మార్టినెజ్–టోలెనాడో అన్నారు. 1980 నుండి సంపద అంతరం గురించి చూస్తున్నాము. అమెరికాలోని అగ్రశ్రేణి 1% వారి సంపద ఐరోపా కంటే ఎక్కువ పెరిగింది. ఒక మాటలో చెప్పాలంటే అమెరికాలో ధనవంతుల పేదల మధ్య అంతరం చాలా ఎక్కువైంది. అమెరికాలో ధనవంతుల– పేదల మధ్య సంపద అంతరాన్ని తెలియ చేసే మరో అంశం కార్మిక అసమానత. శ్రామికవర్గ వేతనాలు తక్కువగా, శ్రమతో సంబంధం లేని వేతనాలు ఎక్కువగా ఉండటం. 2019 లెక్కల ప్రకారం అమెరికాలో 10.5% మంది పేదలు ఉన్నారు. ది జర్నల్ ఆఫ్ ది అమెరికన్ మెడికల్ అసోషియేషన్ ప్రచురించిన 2023 అధ్యయనం ప్రకారం అమెరికాలో మరణాలకు పేదరికం ప్రధాన కారణంగా ఉంది. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షల మంది మరణిస్తున్నారు. పేదరికంలో ఉన్న పిల్లలు యుక్త వయస్సులో తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అమెరికా ఆహార ధాన్యాలను ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నా, ఆ దేశంలో ప్రజలు ఆహార సమస్యను ఎదుర్కొంటున్నారు. 2023లో దాదాపు 13.5% కుటుంబాలు ఆహార అభద్రతలో ఉన్నాయి. 2019లో జరిగిన అధ్యయనంలో గ్రాడ్యుయేట్ లోపు విద్యార్థులలో 40% మంది ఆహార అభద్రతలో ఉన్నారు. కోవిడ్– 19 సమయంలో అమెరికా కుటుంబాలకు ఆహార అభద్రత రెట్టింపు అయ్యింది. ఇది చిన్నపిల్లలు ఉన్న కుటుంబాల్లో అధికంగా ఉంది. 2020 నవంబర్ సేకరించిన హౌస్ హోల్ సర్వే డేటా ప్రకారం 2.6 కోట్ల మంది వయోజనులు (అంటే వయోజన జనాభాలో 12%) వారం రోజులుగా ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. కొన్ని సంస్థలు అభద్రతలో ఉన్న కుటుంబాలకు ఆహారాన్ని అందిస్తున్నాయి అంటే ఏ స్థాయిలో ఆహార సమస్య ఉందో అర్థమవుతుంది. అమెరికాలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. 2023లో నిరుద్యోగ రేటు 3.9% ఉంటే 2024లో 4.1 శాతానికి పెరిగింది. లక్షలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉద్యోగుల తొలగింపు స్థిరంగా కొనసాగుతున్నది. 2001 నుండి 2019 వరకు ప్రతి సంవత్సరం 2 కోట్లకు పైగా ఉద్యోగులు తొలగించబడ్డాయి. 2020 మార్చి, ఏప్రిల్ నెలల్లో కోవిడ్ కారణంగా రికార్డు స్థాయిలో తొలగింపులు జరిగాయి. 2024 జనవరి నుండి అక్టోబర్ వరకు కోటి 60 లక్షల, 40 వేల మంది ఉద్యోగుల తొలగింపు జరిగింది. ప్రస్తుతం అమెరికాలో నిరుద్యోగ భృతి ప్రయోజనం పొందుతున్నవారు 18 లక్షల, 70 వేల మంది. 2024 డిసెంబర్ లో కొత్తగా నిరుద్యోగ భృతి కోరుతూ 2 లక్షల, 20 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. అమెరికా వ్యవసాయ నివేదిక ప్రకారం 2022తో పోలిస్తే నిత్యావసర వస్తువుల ధరలు 11% పైగా పెరిగాయి. కొన్ని వస్తువుల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. గుడ్డు ధర 4.8%, బీఫ్ మాంసం 3% కంటే ఎక్కువ పెరిగాయని చెబుతున్నారు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై 25% టారిఫ్ విధిస్తానంటున్నారు. ఇదే జరిగితే ధరల పెరుగుదల ఇంకా ఎక్కువగా ఉంటుందని ప్రజలు భయపడుతున్నారు. వాటర్ గైడ్స్ చేపట్టిన సర్వేలో నిత్యావసరాల కోసం అవుతున్న ఖర్చులు తమ జీవితాలను తారుమారు చేస్తున్నట్లు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల తొలగింపు, కొత్త ఉద్యోగాలు రాకపోవడంతో చేతిలో చిల్లిగవ్వ ఉండటం లేదని, ఆర్థిక ఒత్తిడి వల్ల మానసిక వేదనకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి ముగ్గురిలో ఇద్దరు ఆర్థిక అంశాల ఒత్తిడికి ప్రధాన కారణంగా ఉంది. యువకుల్లో ఈ ఒత్తిడి తీవ్రస్థాయిలో ఉంది.అమెరికా ఆర్థిక వ్యవస్థ ఎంత డొల్లతనమో దాని అప్పులే తెలియజేస్తున్నాయి. తాజా లెక్కల (27 సెప్టెంబర్ 20–24 వరకు) ప్రకారం అమెరికా చేసిన అప్పులు 36 ట్రిలియన్ (36 లక్షల కోట్ల డాలర్లు) డాలర్లు. భారత కరెన్సీలో 3,035 లక్షల కోట్ల రూపాయలు. 2024లోనే 2 లక్షల డాలర్ల అప్పు చేసింది. ఈ అప్పుల ఫలితంగా అమెరికాలోని ప్రతి పౌరునిపైనా 91 లక్షల రూపాయల అప్పు ఉంది. కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు పెరుగుతూనే ఉన్నాయి. 2000 సంవత్సరం నాటికి 5.7 ట్రిలియన్ డాలర్ల అప్పు ఉండగా, 2024 నాటికి 36 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థిక వ్యవస్థల మొత్తం విలువ కన్నా అమెరికా అప్పులే ఎక్కువ. మేడి పండు విప్పిచూస్తే దాని నిండా పురుగులు కన్పిస్తాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అలాంటిదే. ఆయుధ బలంతో వెనుకబడిన దేశాల సహజ వనరులను, సంపదలను లూటీ చేయటం ద్వారా దాని ఆర్థిక మనుగడ కొనసాగిస్తున్నది. వెనుకబడిన దేశాలు, ప్రజలు అమెరికా కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేస్తే దాని ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోతుంది. రిపబ్లిక్ పార్టీ లేక డెమొక్రాటిక్ పార్టీ అయినా దేశ గుత్తపెట్టుబడిదారుల, సంపన్న వర్గాల ప్రయోజనాలను కాపాడుతున్నాయి. దాని ఫలితమే అమెరికాలో సంపద వ్యత్యాసాలకు, పేదరికానికి, నిరుద్యోగానికి, అధిక ధరలు, అప్పులకు కారణంగా ఉంది. వీటికి పరిష్కారం అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ఆ దేశ, వెనుకబడిన దేశాల ప్రజలు ఉద్యమించటమే.

# ఆత్మనిర్భర్ ఎవరి కోసం?




ఇటీవల విశాఖ వచ్చిన, ప్రభుత్వంలో నెంబర్ 2గా వున్న మంత్రి లోకేష్ విశాఖ స్టీల్‌ప్లాంట్ గురించి ప్రశ్నలు వేయడం లేదేమని విలేకర్లను ఎదురు ప్రశ్న వేశారు. కూటమి ప్రభుత్వం ప్యాకేజీతో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ నుండి బయట పడేసిందని, ఇక ప్రమాదం లేదని మరోసారి విశాఖ ప్రజలను, ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకాన్ని మోసగించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్లు ప్యాకేజీ ప్రకటించిన వెంటనే ప్రభుత్వ పెద్దలు ఎవరి స్థాయిలో వారు ఇదొక విజయంగా తమ ఖాతాల్లో వేసుకోవడానికి పోటీ పడ్డారు. ఇంత మంచి ప్యాకేజీ అయితే కూటమి ప్రభుత్వం జనవరి 8వ తేదీన ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన వేల మంది ఉత్తరాంధ్ర ప్రజలు పాల్గొన్న బహిరంగ సభలో ఎందుకు ప్రకటించలేదు? దీనినిబట్టి ఆ ప్యాకేజీ అతరార్థం ఏమిటో అర్థమౌతున్నది. మొత్తంగా పరిశీలిస్తే గత నాలుగు సంవత్సరాలుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రజానీకం సంపూర్ణమైన మద్దతు తెలియజేసింది. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉంటామని చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రధాని మోడీ విశాఖ పర్యటన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా విశాఖ ప్రజలకు తీవ్ర నిరాశ కలిగించింది. అదే వేదిక మీద నుండి ముఖ్యమంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసం కాకుండా అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో సముద్ర తీరానికి దగ్గరగా ఆర్సెల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ వస్తుందని, దీనికి కావలసిన ముడిసరుకు, సొంత గనులు కేటాయించాలని ప్రధాన మంత్రికి ఢిల్లీలో నివేదించామన్నారు. దానికి ప్రధానమంత్రి హామీ కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఇంతకంటే ఆంధ్ర రాష్ట్రానికి కావలసింది ఏముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి ప్రభుత్వ రంగ పరిశ్రమల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో దీన్నిబట్టే అర్థమవుతుంది. ఆర్సెల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నక్కపల్లిలో మొదటి విడత 2200 ఎకరాలు, రెండో విడత 2400 ఎకరాలు మొత్తం కలిపి 4600 ఎకరాల ఖరీదైన భూములు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నది. ఇందులో రూ.1 లక్ష 35 వేల 964 కోట్లు పెట్టుబడులు పెడుతున్నట్లు భ్రమలు కల్పిస్తున్నారు. దీనికి ఒరిస్సా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి గనులు కేటాయించాలని నిర్ణయించారు. ఈ ప్రైవేటు స్టీల్‌ప్లాంట్ నిర్మాణ పనుల్లో సుమారు 25,000 మందికి ఉపాధి వస్తుందని, మొదటి దశలో ఉత్పత్తి ప్రారంభిస్తే 20 వేల మందికి శాశ్వత ఉద్యోగాలు వస్తాయని నమ్మబలుకుతున్నారు. ప్రభుత్వం నుండి భూములను కొల్లగొట్టడానికనేది లోగుట్టుగా వున్నది! ఇప్పటికే విశాఖ పోర్టులో ఈ.క్యూ బెర్తు అదానీ కంపెనీ లీజుకు తీసుకుని బ్యాంకుల్లో తనఖా పెట్టి రూ.350 కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన ఉదంతం కళ్ల ముందే ఉంది. బెర్తుల్లో పెట్టుబడులు పెట్టామనే పేరుతో ఒకే ఒక వెసల్ వ్యాపారం చేసి రూ. 55 వేల కోట్లు నష్టం వచ్చిందని పోర్టు యాజమాన్యంపై నష్టపరిహారం ఇవ్వాలని అదానీ కోర్టులో దావా వేశారు. గతంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో అచ్యుతాపురం ఎస్ఇజెడ్‌లో బ్రాండిక్స్ గార్మెంట్స్ కంపెనీకి ఎకరా ఒక్క రూపాయి చొప్పున వెయ్యి ఎకరాల భూమిని 33 సంవత్సరాలకు లీజుకిచ్చారు. ఇందులో 60 వేల మందికి ఉపాధి కల్పిస్తామని ఎంఒయు కుదుర్చుకున్నారు. నేటికి 20 సంవత్సరాలైనా 20 వేల మందికి కూడా ఉపాధి కల్పించలేదు. మరిన్ని ప్రభుత్వ రాయితీల కోసం బ్రాండిక్స్ పేరును 'అదిస్తాన్'గా మార్చుకున్నది. భవిష్యత్‌లో 'మిట్టల్' స్టీల్‌ప్లాంట్ కూడా భూములు, ప్రభుత్వ రాయితీలు పొంది ఇదే విధంగా చేయదనే గ్యారంటీ లేదు! విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రారంభమై దాదాపు నాలుగు దశాబ్దాలు అవుతున్నా సొంత గనులు కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోంది? సొంత గనులు వుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్ దేశంలోనే అగ్రగామి కంపెనీగా అభివృద్ధి అయ్యుండేది. ఇప్పుడు పెరిగిన ధరలకు అనుగుణంగా టన్ను ఉక్కు ఉత్పత్తికి రూ. 60 వేలు వ్యయం అవుతుంటే, రూ. 50 వేల ఆదాయమే వచ్చి రూ. 10 వేలు నష్టం వస్తున్నది. సొంత ఐరన్ ఓర్ లేకపోవడంతో స్టీల్ తయారీకి 40 శాతానికి పైగా వ్యయం పెరిగింది. ఐరన్ ఓర్ వ్యయం 17 నుండి 18 శాతం, ఉత్పత్తి వ్యయం 67 నుండి 68 శాతం పెరిగింది. దీనితో పాటు విద్యుత్, నీరు తీసుకున్న అప్పులకు వడ్డీలు అధిక భారం అయ్యాయి. సొంత గనులు వుంటే ఇవన్నీ అధిగమించడానికి అవకాశం వుంటుంది. సొంత గనులున్న ప్రభుత్వ సంస్థ అయిన స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)కు టన్ను ఐరన్ ఓర్ 2022–23 సంవత్సరంలో రూ.4,571 ఖర్చు అవుతుంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.9,346 ఖర్చవుతున్నది. దీంతో విశాఖ స్టీల్ ప్లాంట్‌కు టన్నుకు రూ.4,775 అదనంగా ఖర్చు చేస్తున్నది. ఇటీవల ఈ ఖర్చు మరింత పెరిగింది. దీనిని పరిశీలిస్తే సొంత గనులు వుంటే ఎంత లాభాలు రావడానికి అవకాశం వుందో అర్థమౌతుంది. అలాగే తన సొంత ఉత్పత్తి పెంచుకోవడానికి, ఉపాధి అవకాశాలు పెరగడానికి, ప్రభుత్వ ఆస్తిని విస్తరించడానికి ఉపయోగపడుతుంది. అలాంటి శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించకుండా ప్యాకేజీ ఇచ్చి స్టీల్‌ప్లాంట్‌కు మెరుగులు దిద్ది అమ్మకానికి కుట్రలు చేస్తున్నారనేది తేటతెల్లమౌతుంది. ప్రభుత్వాలున్నది ప్రభుత్వరంగ సంస్థలకు కాపాడడానికా? ప్రైవేట్ పరిశ్రమలను ఉద్ధరించడానికా? అనేది స్పష్టమౌతున్నది. ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలకు ట్రస్టీలుగా వుండి కాపాడాల్సింది పోయి రాజ్యాంగ స్ఫూర్తికే భిన్నంగా ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుంటున్నది. ఆత్మనిర్భర్ భారత్ అంటే ఇదేనా? ప్రైవేట్, కార్పొరేట్ పెట్టుబడిదారులకు రూ. 16 లక్షల కోట్ల రుణాలను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం.. లక్షలాది మందికి ఉపాధినిస్తూ ప్రభుత్వానికి డివిడెంట్లు అందించే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఎందుకు నిధులు కేటాయించడం లేదు? నేడు ప్రైవేట్ కంపెనీల మీద ఉన్న మోజు ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడంలో లేదు. స్టీల్‌ప్లాంట్ వ్యూహాత్మక అమ్మకాలు చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి దీర్ఘకాలిక పోరాటం జరుగుతోంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవంతో ఏర్పడిన స్టీల్‌ప్లాంట్‌కు నాడు కేంద్ర ప్రభుత్వం రూ. 5 వేల కోట్లు పెట్టుబడులు పెడితే నేడు రూ. 3 లక్షల కోట్ల స్థాయికి ఎదిగింది. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్ల కంటే ఉత్పత్తి రికార్డు స్థాయిలో చేసింది. బంగారు బాతుని రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం బలహీనపరిచే చర్యలకు పూనుకుంటున్నది. ఫలితంగా స్టీల్‌ప్లాంట్ వెంటిలేటర్‌పైకి వెళ్ళింది. కేంద్ర ప్రభుత్వం దీనిని రక్షించాల్సి వుండగా.. అమ్మకాలైనా జరుపుతాం లేదంటే మూసివేయటానికైనా సిద్ధమని స్వయానా ఆర్థికమంత్రి ప్రకటించారు. ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకోకుండా ప్యాకేజీ ప్రకటించారు. ప్రకటించిన ప్యాకేజీ కొంత ఉపశమనం తప్ప శాశ్వత పరిష్కారం కాదు! స్టీల్‌ప్లాంట్ రక్షణకు చిత్తశుద్ధి వుంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి వ్యూహాత్మక అమ్మకం నిర్ణయాన్ని ఉపసంహరించుకునేటట్లు ప్రకటన చేయించాలి. సొంత గనులు కేటాయించాలి. సెయిల్‌లో విలీనం చేయించాలి. ఉద్యోగుల స్వచ్ఛంద పదవీ విరమణ (వి.ఆర్.ఎస్) ప్రతిపాదనను విరమించుకోవాలి. ఏ ఒక్క కాంట్రాక్టు కార్మికుడినీ తొలగించరాదు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి. కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించే చర్యలు చేపట్టాలి. అప్పుడు మాత్రమే స్టీల్‌ప్లాంట్ పూర్తి సామర్థ్యంతో పూర్వ వైభవం సంతరించుకుంటుంది.

# భగ్న ప్రేమికురాలు సురయ్యా

ఆమె అందంలో అప్సరస. ఆమెది గంధర్వ గానం. ఒకనాడు హిందీ సినీ చిత్ర సీమను మకుటం లేని మహారాణిగా ఏలింది. నిర్మాతలకు కల్పవృక్ష మైంది. నాటి యువకుల హృదయ సామ్రాణిగా నిలిచింది. అత్యంత పారితోషికం తీసుకునే కథానాయకురాలిగా ఉంటూ, ఒక హీరో ప్రేమను చూరగొని, ప్రేమకు మతాలు అడ్డు గోడలైన కారణంగా సినీ జీవితాన్ని వదులు కోవడం కాకుండా, జీవితాంతం అవివాహిత గా ఉండి పోయింది భగ్న ప్రేమికురాలు. ఆమెనే అలనాటి అందాల తార, గాయని సురయ్య.తెరమీద అభినయించే నటీనటులకు గాయనీ గాయకులు నేపథ్యగానాన్ని అందించే ప్రక్రియ ఇంకా ఆరంభంకాని దశలో అందం, అభినయం, సుమధుర గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన ఏకైక విదూషీమణి సురయ్య. నాలుగో దశకంలో బాలీవుడ్‌ను సురయ్య, నూర్జహాన్‌లనే ఇద్దరూ నట గాయనీ మణులు ఏలేవారు. అప్పటికీ నూర్జహాన్ అనే వర్సటైల్ సింగర్ కమ్ యాక్టరెస్ ఉన్నా అందంలో మాత్రం సురయ్యదే పైచేయి. దేశ విభజన తర్వాత నూర్జహాన్ పాకిస్తాన్‌కు వెళ్లిపోగా, సురయ్యకు తిరుగు లేకుండా పోయింది. 1946 నుంచి 1950 వరకు సురయ్య మకుటంలేని మహారాణిలా బాలీవుడ్‌లో చెలామణి అయింది. 1940వ దశకంలో ఆమె హిందీ తెరపై ఒక సూపర్ స్టార్ అనిపించు కోవడమే కాకుండా నాటి యువకులకు ఓ ఆరాధ్య దేవత. రేడియో కార్యక్రమంలో పాడుతుంటే, ఆమె గురించి తెలుసుకుని నాటి ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్ ఆమెను హిందీ వెండి తెరకు పరిచయం చేశాడట. మీర్జా గాలిబ్' లో ఆమె చౌద్విన్ పాత్ర పోషించడమే కాకుండా ఆమె పాడిన గాలిబ్ గజళ్ళు విని, చిత్రానికి చూసి నాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ ఆమెను "నీవు గాలిబ్ ను పునరుజ్జీవింప చేశావు" అని ప్రశంసించారట. జూన్ 25, 1929లో లాహోర్ నగరంలో జన్మించిన సురయ్య జమాల్ షేక్ చిన్నప్పుడే ముంబాయిలో ఉంటూ కర్దార్ ఫిలిం కంపెనీలో పని చేస్తున్న తన మేనమామ దగ్గరకు వచ్చిన సందర్భంలో, ఆమె సినిమాల్లోకి రావడం యాదృచ్ఛికంగానే జరిగింది. ఓసారి తన అంకుల్‌తో కలిసి తాజ్‌మహల్ సినిమా షూటింగ్‌కు వచ్చిన సురయ్యకు అనుకోకుండానే అందులో ముంతాజ్ మహల్ పాత్ర దొరికింది. పసితనపు ఛాయలు వీడని ఆమెతో శారద సినిమాలో ఓ పాట పాడించి పెద్ద సాహసమే చేశాడు ప్రఖ్యాత సంగీత దర్శకుడు నౌషాద్. ఆ పాట భారతదేశ మంతటా



మారుమోగింది. దాంతో సురయ్య ఓవర్ నైట్ లో స్టార్ అయింది. మధురాతి మధురంగా గానం...అద్భుతమైన నటన..పాలరాతి శిల్పం లాంటి అందమైన సురయ్య, క్రమేణ నిర్మాతల పాలిటి కల్పవృక్షమయ్యిందంటే అతిశయోక్తి కాదు. 1945 నుండి 1961 దాకా అత్యధిక పారితోషికం తీసుకున్న నటి సురయ్య. తర్వాత సురయ్య వరుసగా సినిమాలలో నటించింది. ఫూల్, విద్య, జీత్, దాస్తాన్, సనమ్, అఫ్సర్ వంటి సినిమాలు సురయ్యకు పేరును, నిర్మాతలకు డబ్బును తెచ్చిపెట్టాయి. నటుడు దేవానంద్‌ను సిఫార్సు చేసి, ప్రోత్సాహాన్ని అందించింది. అయన సరసన చాలా చిత్రాలలో నటించి, ఉత్తమ జంటగా గుర్తింపు పొందింది. 1948లో వచ్చిన ప్యార్ కీ జీత్, 1949లో వచ్చిన బడీ బెహన్, దిల్లగీలు బాక్సాఫీసును బద్దలు కొట్టాయి. సొహ్రాబ్ మోదీ దర్శకత్వంలో వచ్చిన మీర్జా గాలీబ్ సినిమా సూపర్ హిటయ్యింది. ఆ సినిమా రెండు జాతీయ అవార్డులను కూడా గెల్చుకుంది. సినిమా చూసిన నాటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ సురయ్యను ఎంతగానో అభినందించారు. అలా తిరుగులేని నటిగా, గాయనిగా పేరు ప్రఖ్యాతులు గడించిన సురయ్య 34 ఏళ్ల వయసుకే ప్రేమ వైఫల్యం కారణంగా అర్థాంతరంగా సినిమాల్లోంచి తప్పుకుంది.1946 లో అన్ మోల్ షడీ చిత్రానికి అవార్డు పాటు 1954– మీర్జా గాలిబ్" ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్, 1996– స్క్రీన్ లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డ్, 1998– ప్రధాని వాజ్ పేయ్ చేతుల ద్వారా సన్మానం, సాహిత్య అకాడమీ అవార్డ్ ఫార్ హర్ పార్టిసిపేషన్ ఇన్ మీర్జ గాలిబ్ బిమల్ రాయ్ మెమోరియల్ అవార్డ్– 1999, దాదాసాహెబ్ ఫాల్కే అకాడెమీ అవార్డ్– 2003, బెస్ట్ ఆన్ స్క్రీన్ బ్యూటీ ఇన్ 100 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఇండస్ట్రీ విత్ ఎత్నిక్ లుక్ అవార్డ్ – 2013 (మరణానంతరం) సొంతం చేసుకుంది. 2013 మేలో కేంద్ర ప్రభుత్వం ఆమె పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. నాలుగు పదుల వయస్సు దాటిన తరువాత దేవానంద్ కు నాటి ప్రముఖ గాయని, నటి సురయాతో కలసి నటించే అవకాశం వచ్చింది. అప్పట్లో దేవానంద్ కంటే కూడా సురయ్యకే స్టార్ డమ్ ఎక్కువగా ఉండేది. నిర్మాతలు, దర్శకులు కూడా అలాగే భావించేవారు. కథల్లో కూడా ఆమె పాత్రలకే ప్రాధాన్యం ఉండేది. వారిద్దరూ కలసి పలు చిత్రాల్లో నటించారు. దేవానంద్, సురయ్య 1948 నుంచి 1951 మధ్య ఆరుచిత్రాలలో కలిసి నటించారు. విద్య (1948), జీత్ (1949), షాయిర్ (1949), అఫ్సర్ (1950), నిలి (1950), దో సితారే (1951), సనమ్ (1951) లాంటివి బాక్సాఫీస్ హిట్ అయ్యాయి. విద్య (1948) చిత్రం లోని కినారె కినారె చలె జాయెంగె పాట చిత్రీకరణ సమయంలో పడవ మునిగినప్పుడు, నీటిలో పడి మునిగి పోతున్న సురయ్యను దేవానంద్ రక్షించి ఆమెను ప్రేమించాడు. జీత్ చిత్రం చిత్రీకరణ సమయంలో దేవ్ ఆనంద్ తన ప్రేమ వ్యక్త పరిచాడు. కొన్నాళ్ళ పాటు వారి ప్రేమ వ్యవహారం రహస్యంగానే ఉండింది. అయితే వీరి ప్రేమకు సురయ్య తల్లి సానుకూల మయినా, హిందువయిన దేవానంద్ తో పెళ్లేమిటని సురయ్య అమ్మమ్మ తీవ్రంగా నిరసించింది. దేవ్ ఫోన్ చేస్తే పరుషంగా మాట్లాడి, దేవ్ మనసును గాయపరిచింది. అయినా దేవ్, దివేచా అనే సినీఛాయా చిత్రకారుడి ద్వారా సురయ్యాకు 3000 రూ.లు ఖరీదు చేసే వజ్రపుటుంగరాన్ని పంపితే సురయ్య మహదానంగా స్వీకరిస్తే, తన కథ సుఖాంతమని భావించాడు దేవ్. చనిపోతామని బెదిరించి, సురయ్య ప్రేమకు ఆమె బంధుగణం అడ్డు వచ్చింది. భగ్న హృదయురాలైన సురయ్య, దేవ్ పంపిన ఉంగరాన్ని సముద్రంలో విసిరేసింది. అలా తన ప్రేమను చంపుకుంది. దో సితారె (1951) వీరిరువురూ కలిసి నటించిన చివరి చిత్రం. దో సితారే సినిమా తరువాత ఎన్నడూ వారిద్దరూ కలసి నటించలేదు. సురయ్య జీవితాంతం అవివాహత గానే మిగిలి పోయింది. తనను ప్రేమించిన దేవానంద్ ను వలచిన ఆమె మరొకరితో జీవితాన్ని పంచుకోలేక పోయింది. వివాహం చేసుకోకుండా జీవితాంతం ఒంటరిగానే గడిపి, సురయ్య తన 75వ సంవత్సరంలో (2004) ముంబాయిలో కన్ను మూసింది. సురయ్య జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం ఓ తపాలా బిళ్ళని విడుదల చేసింది.

## పత్రిక విలేకరులను బెదిరిస్తూ చేసిన వాక్యాలను

# వైయస్సార్సీపి తీవ్రంగా ఖండిస్తుంది

### శాసనమండలి ప్రీ విలేజ్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** మీడియా ప్రతినిధులను బెదిరించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు బాధ్యతాయుత పదవిలో ఉంటూ మీడియాపై దాడులు చేస్తాం అనడం బాధాకరం శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎం. యల్.సి. వై. శివరామరెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు మెరుగైన సేవలందించి వారి అభిమానం పొందాల్సిన వారు అధికార బలంతో మీడియాను అణచి వేసి దాడులు చేస్తూ బలపడాలనుకోవడం చేతకానితనం అవుతుందని, రెండురోజుల క్రితం గుంతకల్లు శాసన సభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం పత్రికావిలేఖరులను "రైలుపట్టాలపై పడుకోబెడతా" అని బెదిరిస్తూ చేసిన వ్యాఖ్యలను వైస్సార్సీపీ తీవ్రంగా ఖండిస్తున్నదని శాసనమండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మన్, ఎం. యల్.సి. వై. శివరామరెడ్డి అన్నారు .ప్రజల పక్షాన నిలుస్తున్న మీడియాపై దాడులకు పూనుకోవడం బాధాకరం. ప్రజల కోసం వినియోగించాల్సిన అధికారాన్ని మీడియా నోరు నొక్కేందుకు ఉపయోగించే సంస్కృతి మంచిది కాదు. భౌతిక దాడులకు దిగుతామని చెప్పడం , తమకు



వ్యతిరేకంగా మాట్లాడినా, రాసినా అంతు చూస్తామంటూ ప్రజాస్వామ్య సంస్థలను బెదిరించేవారు నియంతలు అవుతారు కానీ ప్రజాస్వామ్యవాదులు కాజాలరు. ప్రజాస్వామ్యంలో నియంతలకు చోటుండదు అని ఈ సందర్భంగా ఎం. యల్.సి. వై. శివరామరెడ్డి హితవు పలికారు. శాసనాలను అమలు చెయ్యాల్సిన పదవుల్లో ఉంటూ వాటిని పరిరక్షించాలే గాని వాటిని అతిక్రమించడం భావ్యము కాదని తెలియజేసారు.ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడి ప్రజలకు మెరుగైన సమాచారం అందించడములో మీడియా పోషిస్తున్న పాత్ర చాలా గొప్పదని , అలాంటి మీడియాను బెదిరించి గొంతు నొక్కాలని చూడటం సబబు కాదని కూడా తెలియ చేశారు. ప్రభుత్వ పనితీరును ప్రశ్నిస్తే, విమర్శిస్తే, నిరసిస్తే తట్టుకోలేక విచక్షణా రాహిత్యంతో ప్రజాస్వామిక హక్కుల పీక నులిమి వేయడానికి కూటమి ప్రభుత్వ నాయకులు సిద్ధపడటంతోపాటు ప్రశ్నించే గొంతులను, మీడియాను ఏదో ఒక విధంగా అణచివెయ్యడమే ఎజెండాగా పెట్టుకొన్నారని అయన విమర్శించారు. ప్రజల పక్షాన నిలుస్తున్న జర్నలిస్టులు, విలేఖర్లు, మీడియా, పత్రికలపై జులం చెలాయించి పత్రికా స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నం చేస్తే వైస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని అయన తెలియజేసారు.

### ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో

# చంద్రబాబు పూర్తిగా విఫలమైయ్యారు

విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు నిర్వీర్యం నిరుద్యోగులు, మహిళలు, రైతులు, విద్యార్థులను దగా చేస్తున్న చంద్రబాబు

జాబ్ కాలెండర్, నిరుద్యోగ భృతిపై గంపెడు ఆశలతో యువత, యువత భవిష్యత్ తో చెలగాటం

హామీల ఎగవేతకు బాబు ప్రయత్నాలు.

సంపద సృష్టించడం కేవలం తెలుగుదేశం ఎమ్మెల్యేలు కార్యకర్తలకోసమేనా

పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి.



**పాతపట్నం జనవరి30, ప్రజా జ్యోతి న్యూస్** సంపద సృష్టించాకే సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎగవేయడం కూటమి సర్కార్ అసమర్థ పాలనకు నిదర్శనమని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి తన క్యాంపు కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కూటమి పాలనలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నిర్వీర్యమయ్యా యన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదని పరిస్థితి మెరుగుపడ్డాకే పథకాలను అమలు చేస్తానని చెప్తూ చంద్ర బాబు నాయుడు మరోసారి ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. ఎన్ని అప్పులు ఉన్నా హామీలు అమలు చేస్తానని ఎన్నికల ప్రచారంలో ఊకదంపుడు హామీ ఇచ్చిన కూటమి సర్కార్ నాయకులు నేడు అప్పుల పేరుతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని దీని బాధ్యత నేను తీసుకుంటానని చెప్పిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నారని ఆమె నిలదీశారు జాబ్ రావాలంటే బాబు రావాలి అని ప్రకల్భాలు పలికిన చంద్రబాబు నేడు యువత భవిష్యత్ ను అంధకారంలోకి నెడుతున్నారన్నారు. జాబ్ కాలెండర్ , నిరుద్యోగ భృతి రూ.3000 పై గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్న నిరుద్యోగులకి కూటమి సర్కార్ ఆవేదన మిగిల్చిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం అమలు చేసిన ఫీజు రీయింబర్స్ పథకాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేయడం తో కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మెగా డిఎస్సీ పేరుతో అధికారంలోకి రాగానే చేసిన తొలి సంతకం ఊసేలేదన్నారు.. ఎంతో మంది యువత కోచింగ్ సెంటర్ లలో వేలకి వేలు ఫీజులు కడుతూ ఇబ్బందులకు గురి అవుతున్నారని, జాబ్ కాలెండర్ వస్తుందనే ఆశతో ప్రవేట్ ఉద్యోగాన్ని మానేసి చదువుతున్న యువతీ యువకులు భవిష్యత్ గురించి ప్రభుత్వానికి పట్టింపే లేదని వాపోయారు. గత వైకాపా ప్రభుత్వం అమలు చేసిన అమ్మవడి పథకానికి తల్లికి వందనంగా పేరు మార్చి ఒక ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి నీకు 15000 నీకు 15000 నీకు . 15 వేలు అందజేస్తామని చెప్పిన తల్లికి వందనం హామీ గాలికి వదిలేసారని, నాన్నకి మందు మాత్రం అందిస్తున్నారని. అన్నదాత సుఖీభవ పేరులో ప్రతీ రైతుకు రూ.20 వేలు అందజేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయక రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారన్నారు. ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాల కోసం ఎదురుచూస్తున్న ప్రజల ఆశలపై కూటమి సర్కార్ నీళ్లు జల్లిందని విమర్శించారు. ఇదే సమయంలో రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే ఈ సమయానికి ఏ పథకానికి ఎంత లబ్ధి చేకూరిందో అని మహిళలు, విద్యార్థులు, రైతులు, యువత బేరీజు వేసుకునే ఆలోచనలో ఉన్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత ఎంత క్లిష్ట పరిస్థితి వచ్చిన రాష్ట్రంలో నిధులు లేకపోయినా సరే కరోనా వంటి కష్ట సమయంలో కూడా ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించకుండా ప్రజల గడప వద్దకే సంక్షేమాన్ని అందించిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఈ సందర్భంగా కొనియాడారు.. విద్యా రంగంలో సరికొత్త ఒరవడికలతో నాడు నేడు పేరుతో పాఠశాలలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో విద్య అందించడమే ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేసిన అన్ని విద్యా సంస్కరణలు రద్దు చేసి పేద వాడికి ప్రభుత్వ విద్యను దూరం చేసేలా కూటమి సర్కార్ పాలన సాగిస్తుందని మండిపడ్డారు. అధికారం లోకి రాగానే ప్రతీ రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం కింద అందజేస్తామని చెప్పి రెండు సీజన్లు గడుస్తున్న రైతులు నష్టపోతున్న ప్రభుత్వానికి నిమ్మకి నీరెత్తినట్లు వ్యవరించడం సమంజసం కాదని పేర్కొన్నారు. విద్యుత్ చార్జీలను పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్న కూటమి సర్కార్ ప్రజలను అదుకోవడం లో పూర్తిస్థాయిలో విఫలమైందని, కూటమి పాలనలో ప్రజలకు కష్టాలే మిగిలాయని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారం చేపట్టి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా దగా చేసిందన్నారు. రాష్ట్ర ప్రజలకు అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన మీరు సుమారు 8 నెలలు ఈ గడుస్తున్నా సంక్షేమ పథకాలు అందువల్లేక తప్పుడు ఆరోపణలతో ఎదురు దాడి చేస్తున్నారని మీకు చేతకాకపోతే వెంటనే గద్దె దిగిపోవాలని ఆమె అన్నారు. ఎక్కడ ఖాళీ స్థలాలు కనిపిస్తే అక్కడ తెలుగుదేశం ఎమ్మెల్యేలు నాయకులు కబ్జాలు చేస్తున్నారని ప్రజలకు నరకం చూపిస్తున్నారని ప్రభుత్వ అధికారులు ట్రాన్స్ఫర్ల విషయం లో ఎమ్మెల్యేలు లంచాలు తీసుకొని ట్రాన్స్ఫర్ చేసిన దాఖలాలు ఉన్నాయని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆమె అన్నారు.

# సూపర్ 6 హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:-** ఈ రోజు గుంతకల్లు పట్టణంలోని మాజీ శాసన సభ్యులు వై.వెంకటరామిరెడ్డి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా %హా=జూ% జిల్లా ఉపాధ్యక్షులు వై.నైరుతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6 హామిలను అమలు చేయడంలో విఫలం చెందింది అని తెలిపారు.

ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేయటంలో చంద్రబాబు నాయుడు నైజాం అని మూడు సార్లు ముఖ్యమంత్రి నాలుగు సార్లు కుడా ముఖ్యమంత్రి అని చోప్పుకోటం కాదు ప్రజలకు ఇచ్చిన హామిలు అమలు చేయకుండా మోసం చేయటంలో మోసాలు ముఖ్యమంత్రి గా ప్రజలు భావిస్తున్నారు అన్నారు.

ఏలాంటి అనుభవం లేని %హా% జగన్మోహన్ రెడ్డి ని ఒక్కసారి ముఖ్యమంత్రి అయితేనే ఎన్నికలలో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన జగన్మోహన్ రెడ్డి ని చుసి నేర్చుకోవాలని తెలిపారు

ప్రజలకు నారా లోకేష్ రేడ్ బుక్ రాజ్యాంగాన్ని అములు చేయటంలో ఉన్న ఉత్సాహం సూపర్ 6 అమలు చేయటంలో చంపాలని అన్నారు.ఎన్నికల ముందు ప్రచారంలో ఉగిపోయిన పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలపైన దాడులు అమ్మాయి పైన హత్య చారలు జరుగుతున్న నారాయణ కళాశాలలో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న పవన్ కళ్యాణ్ నోరు మోదపటం లేదు అన్నారు.

అదేవిధంగా గుంతకల్లు మాజి మున్సిపల్ చైర్మన్ రామంజినేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆదర్ గడి తప్పింది అని పోలీసులు ఏకపక్ష దోరణితో వ్యవహరిస్తున్నా వైఖరి మంచిది కాదు అని ప్రజాస్వామ్యం ఎక్కడికి పోతుంది అని ప్రశ్నించారు.

అదే ఈవిధంగా గుంతకల్లు %మీూా% గుమ్మనూరు జయరామ్ మీడియా మిత్రుల పైన బెదిరింపులు చేయటం మంచిది కాదు అని పత్రిక స్వేచ్చను హరించటాన్ని %హా=% కాంగ్రెస్ పార్టీ తరపున ఖండిస్తున్నాము అని తెలిపారు.ఈ సమావేశంలో %హా=% కాంగ్రెస్ పార్టీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ %హాఎ=% మోహన్ ,కౌన్సిలర్ లింగన్న ,చాంద్ , వార్డ్ ఇన్చార్జి ఏల్లప్ప ,ప్లెయిన్ మాబు ,కనకరాజు,కొట్టల కాసిం ,కొంగమ్మపల్లి రంగనాయకులు,సుమొబాష శేఖర్,,జయరామరెడ్డి , తిమ్మాపురం బాబు రావు %హా=ాఖ% రాష్ట్ర కార్యదర్శి %వీణ=% ఖాలిల్,వంశి యాదవ్,గుంతకల్లు నియోజకవర్గం విభాగాల అధ్యక్షులు అబ్దుల్ భాసిద్,కోనకోండ్ల అంజి,తిక్కస్వామి,పవన్,సూర్య ప్రకాష్ రెడ్డి,షాబుద్దిన్, వార్డ్ ఇంచార్జులు నాయకులు పాల్గొన్నారు.

## సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో సిపిఎం పార్టీ 27.వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఈరోజు గుంతకల్లు సిపిఎం పార్టీ పట్టణకమిటి ఆధ్వర్యంలో స్కూటర్ ర్యాలీని జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.శ్రీనివాసులు జండాను ఊపి ప్రారంభించారు ఈర్యాలి పార్టీ ఆఫీస్ వద్ద నుండి మెయిన్ రోడ్డు మున్సిపల్ ఆఫీస్ ఎన్టీఆర్ విగ్రహం మార్కెట్ రోడ్ స్వప్న నర్సింగ్ హెూమ్ తిలక్ నగర్ రోడ్డు మీదుగా పార్టీ ఆఫీసుకు చేరుకుంది ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి మారుతీప్రసాద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 3.తేదీన నెల్లూరులో జరగబోవు బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, జగ్గిల్లి రమేష్, సురేంద్రబాబు, పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్లా, జగదీష్, షాషా, భాష, సూరి,వెంకి, ఓబులేసు, రాము, జాషువా, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ మండలంలోని బిసి ఎబిసి , కమ్మ,రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ ,మరియు బ్రాహ్మణ కులమునకు 2024- 25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బీసీ కార్పొరేషన్ ఈ బీసీ ,కమ్మ ,రెడ్డి ,ఆర్యవైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పొరేషన్ లకు సంబంధించిన లబ్ధిదారులకు బీసీ కార్పొరేషన్ విజయనగరం వారి ద్వారా వివిధ పథకంలో దార సబ్సిడీ మంజూరు చేయుటకు గాను దరఖాస్తు చేసుకోవచ్చు అని ఎంపీడీవో శ్రీకాంత్ చౌదరి తెలిపారు. (ఏపీ ఓబి ఎంఎంఎస్ )ద్వారా వారి పేర్లను ఆన్లైన్లో నమోదు చేసుకొనుట కు తేదీ 31 -01-2025 నుండి 7-2 -2025 వరకు అవకాశం కల్పించబడినట్లు ఆయన తెలిపారు.

## శ్రీపంచమి సందర్భంగా షిరిడి గిరిపై అక్షర స్వీకార కార్యక్రమం.



**పాతపట్నం జనవరి30, ప్రజా జ్యోతి న్యూస్..** శ్రీపంచమి సందర్భంగా షిరిడీగిరిపై వెలసిన శ్రీ సాయి సన్నిధిలో తేదీ 03-02-2025 సోమవారం ఉ? గం. 7:00ల నుండి శ్రీ సరస్వతీ పూజ అక్షర స్వీకార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వహకులు తారకేశ్వరరావు మాష్టారు తెలియచేసారు.ఈ పూజకార్యక్రమంలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు పేర్లు, తల్లిదండ్రుల పేర్లు గోత్ర,నామాలు ముందుగా దేవాలయంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు.

## గుంతకల్ పట్టణంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** దేశం కోసం ప్రాణాలను పెంచిన మహెూన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని వైసిపి జిల్లా ఉపాధ్య క్షురాలు నైట్ రెడ్డి పేర్కొన్నారు గురువారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గుంతకల్ పట్టణంలో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంత ఆమె మాట్లాడుతూ అహింస సత్యాగ్రహం అనే ఆయుధాలతో స్వాతంత్రం సంఘటనమాన్ని ముందుకు నడిపించిన గొప్ప నేత భారత జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు ఆయన ఆశయాలను కొనసాగుద్దామని చెబుతూ ఆయన దివ్య సంస్మృతికి ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నక్క భీమలింగ జిల్లా మున్సిపల్ రింగ్ అధ్యక్షులు సుంకప్ప కౌన్సిలర్ లింగన్న భాష ఖలీల్ నియోజకవర్గం కమిటీలు అధ్యక్షులు కొనకండి భాషి పవన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వం



**అనంతపురం టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ లగినేని విశ్వేశ్వర** అనంతపురం టౌన్ భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం నీలం రాజశేఖర్ రెడ్డి భవనములో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణస్వామి వారికి బుక్కరాయసముద్రం మండల కార్యదర్శి కే మర్రి స్వామి మండల సహాయ కార్యదర్శులు శ్రీనివాస్ రావు చిన్న తిరుపతయ్య పార్టీ సభ్యత్వం అందజేయడం జరిగింది

# జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి




**పాతపట్నం జనవరి30 ప్రజా జ్యోతి న్యూస్..** జాతిపిత మహాత్మా గాంధీ 77వవర్ధంతి కార్యక్రమం పాతపట్నంలో, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో జరిగింది.మొదటగా గాంధీ గారికి ఎంతో ఇష్టమైన జాతీయ నూలు పోగులు గాంధీ విగ్రహానికి వేసి ఘనంగా నివాళు లర్పించడమైనది.ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు గాంధీ .సహాయ నిరాకరణ, సత్యాగ్రహం అతని ఆయుధాలు, ఉప్పు సత్యాగ్రహము ,క్విట్ ఇండియా ఉద్యమం స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యమైన చివరి ఘట్టాలు అని అన్నారు . పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. వైకుంఠరావు మాట్లాడుతూ 1948 జనవరి 30వ తారీఖు సాయంత్రం 5 గంటల 17 నిమిషాలకు ఢిల్లీలో బిర్లా నివాసం వద్ద నాథూరామ్ గాడ్సే కాల్చి చంపడంతో నేలకొరుగుతూ గాంధీ -హే రామ్- అన్నారని చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సత్యసాయి జాయింట్ సేవాదళ్ కోఆర్డినేటర్ కె.వి. రమణమూర్తి , పాతపట్నం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎన్. శ్రీనివాసరావు, బి. సత్యనారాయణ, పి. చిన్నారావు, ఎస్. తిరుపతిరావు , ఎస్. అనంతకృష్ణ ,పి .రాంబాబు, వై. కిరణ్ కుమార్, బి .సునీల్ , సత్య సాయి సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# చేనేత, ఖాదీ వస్త్రాల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు




**ఎ.ఎఫ్. కె.కే సంఘం అద్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకట రమణ**

**పొందూరు ,జనవరి 30:** పొందూరు ఖాదీ చేనేత వస్త్రాల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని ఎ.ఎఫ్. కె.కే సంఘం అద్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకట రమణ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఆవరణంలో గాంధీజీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు కొంతసేపు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుంటుకు కామేశ్వర ప్రసాద్, దండా వెంకట రమణ మాట్లాడుతూ పొందూరు ఖాదీ గురించి విన్న గాంధీజీ తన యంగ్ ఇండియా పత్రికలో పొందూరు ఖాదీ వస్త్రాల విశిష్టతను వివరించారన్నారు.పొందూరు లో పత్తి వణకడానికి ఉపయోగించే గాంధీ చరఖాను ఇప్పటికీ ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఖాదీ వస్త్రాలంటే జాతిపితకు మక్కువ ఎక్కువ అని, ఆయన జీవితం ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. శాంతి , అహింస అనే మార్గాల ద్వారా ఉద్యమించి భారతదేశానికి బ్రిటీష్ వారి దాస్య శృంఖలాల నుండి విముక్తిని కలిగించారన్నారు. ప్రతీ ఒక్కరూ గాంధీ మహాత్ముని



అడుగుజాడల్లో నడవాలని పిలుప

# జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులర్పించిన ముదునూరి

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** జాతిపిత మహాత్మా గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎం ఎం ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత,నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదునూరి మురళీకృష్ణంరాజు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికీ స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ ఎన్నో పోరాటాలు సాగించారన్నారు.ప్రధానంగా సత్యం,అహింస అస్త్రాలుగా చేసుకోని దేశానికీ స్వాతంత్ర్యం సాధించటంలో కీలకపాత్ర పోషించిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు.అదేవిధంగా ఆయన ఆశయాలకు అనుగుణంగా అడుగులు వేద్దామన్నారు.గాంధీజీ చూపినమార్గం నేటి యువతకు ఆదర్శనీయమని,ఆయన బాటలో నడిచే విధంగా గ్రామ స్వరాజ్యాన్ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ద్వారా నిరూపించారని గ్రామ పరిపాలన తీసుకొచ్చారని



అన్నారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు,బొల్లు నాగేశ్వరరావు,పోకనాటి వెంకటేశ్వరరావు,జువ్వల దొరబాబు,కోన బాబ్జి,బొల్లు నాగేశ్వరరావు,యాళ్ల యేసు పాల్గొన్నారు

# మహాత్మా గాంధీ జీవితం చిరస్మరణీయం




**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ,నియోజకవర్గ ఇన్చార్జి సనపల అన్నాజీ రావు**

**ఆమదాలవలస , జనవరి 30 :** స్వాతంత్ర్య సాధనలో సత్యం , అహింస ఆయుధాలుగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం చిరస్మరణీయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ,ఆమదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సనపల అన్నాజీ రావు అన్నారు. జయంతి వర్ధంతి సందర్భంగా స్థానిక వన్వే కూడలి వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో అహింసా శాంతి ఆయుధాలుగా చేసుకొని మన దేశానికి స్వాతంత్రాన్ని అందించిన మహనీయులు ఎందరో స్వతంత్ర సమరయోధులను తయారుచేసిన మహాత్మా గాంధీ సేవలను మన దేశం చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. అటువంటి మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని వారి బాటలో నడవడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, సనపల రాజులు, లఖీనేని సాయిరాం, సువ్వారి రమణ, పూజారి త్రినాథ రావు, గురుగుబెల్లి కృష్ణమూర్తి, పప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర పత్రిక విలేకరి పై జరిగిన హత్యాయత్నంపై దర్యాప్తు వేగవంతం చేయండి.



**పాతపట్నం, జనవరి30, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండల కేంద్రంలో ఇటీవల ఆంధ్రపత్రిక విలేకరిపై జరిగిన హత్యాయత్నం ఎంతో ఒక్కసారి పాతపట్నం ప్రజలు ఉలిక్కిపడ్డారు ఈ సంఘటన పై స్థానిక పోలీసు స్టేషన్ లో గురువారం సాయంత్రం సిఐ వి.రామారావు ను ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు కలిసి కేసు దర్యాప్తును వేగవంతము చేసి దోషులను కఠినంగా శిక్షించాలని వినతిపత్రం అందించారు

## ఏడుగురు ముద్దాయిలు బైండోవర్



**పాలకొల్లు జనవరి 30 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆచంట మండల మునకు చెందిన గత బెల్ట్ నిర్వహణ కేసులలో పట్టుబడిన కె శ్రీనివాస్, కె మసెను రావు, పి భగత్ సింగ్,టి ప్రసన్న కుమార్, యు శ్రీనివాస్, జి బాలాజీ, పి వెంకటేశ్వర రావు అను 7 గురు పాత ముద్దాయలను ఆచంట తాసిల్దార్ ముందు హాజరు పరచ ముందస్తు గా నేర నివారణకు గాను సంవత్సరం కాలంనకు తాసిల్దార్ బైండోవర్ చేసినట్లు పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## గాంధీజీ సిద్ధాంతాలు స్ఫూర్తిదాయకం

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ ఉదయలక్ష్మీ**




**పొందూరు,జనవరి 30 :** స్వాతంత్ర్య ఉద్యమం పోరాటంలో సత్యం ,అహింస మార్గాలను ఎంచుకున్న గాంధీజీ సిద్ధాంతాలు ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్ ఉదయలక్ష్మీ అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉదయలక్ష్మి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గాంధీజీ ప్రముఖ అహింసావాది అని అన్నారు. ప్రపంచంలోని ప్రతీ సమస్యకు తన అహింసా సిద్ధాంతం ద్వారా మార్గనిర్దేశం చేశారన్నారు. యువత గాంధీజీ మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ.క్యూ.సి కో ఆర్డినేటర్ రవి , శ్రీదేవి ,భోధన , బోధనేతర సిబ్బంది ,విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు

## పేద ప్రజలపై అవధులు లేని ప్రేమ ముదునూరిది



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అచ్చంపేట గ్రామంలో కుండల రమణ ఇటీవల ఆపరేషన్ చేయించుకున్నారు, వారి పలకరించి, యోగక్షేమలు అడిగి తెలుసుకుని, 5000 ఆర్థిక చేసిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోట్టా చైతన్య మాజీ జడ్పిటిసి ఈగల అప్పారావు మాజీ సర్పంచ్ పంపన పోయిన సత్యనారాయణ పల్లా అప్పలరాజు కొండల దేవుళ్ళు పల్లా ముసలయ్య నక్క నూకరాజు కురం దాసు నాగేశ్వరరావు ప్రత్తిపాడు సోషల్ మీడియా కో- కన్వీనర్ బర్ల శ్రీను కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు కోన బాబ్జి తదితరులు పాల్గొన్నారు

## ప్రాంతీయ పశు వైద్యశాలలో గాంధీజీ వర్ధంతి..



**పాతపట్నం జనవరి 30, ప్రజా జ్యోతి న్యూస్..** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి వేడుక ను పాతపట్నం మండల కేంద్రం లో ఉన్న ప్రాంతీయ పశు వైద్యాశాలలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన ప్రాంతీయ పశు వైద్యశాల సిబ్బంది.ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా సత్యసాయి జాయింట్ సేవాదళ్ కోఆర్డినేటర్ కె.వి. రమ ణమూర్తి, పాతపట్నం సత్యసాయి సేవా సమితి కన్వీనర్ ఎన్. శ్రీని వాసరావు, బి. సత్యనారాయణ, పి. చిన్నారావు, ఎస్. తిరుపతిరావు, ఎస్. అనంతకృష్ణ,పి .రాంబాబు, వై. కిరణ్ కుమార్, బి . సునీల్, సత్య సాయి సభ్యులు మొదలగు వారి పాల్గొన్నారు.

# కూరగాయల వాహనాలకు అనుమతి ఇవ్వండి

సుజనా చౌదరికి హోల్ సేల్ కూరగాయల వ్యాపారుల వినతి

**విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్** రాజీవ్ గాంధీ హోల్ సేల్ కూరగాయల మార్కెట్ లో వ్యాపార కార్యకలాపాల నిమిత్తం రైల్వే స్థలంలో ప్రతిబంధకాలు తొలగించాలని వ్యాపారులు ఎమ్మెల్యే సుజనా చౌదరికి విజ్ఞప్తి చేశారు. మార్కెట్ లో వాహనాల రాకపోకలకు వీలు లేకుండా రైల్వే అధికారులు ఏర్పాటు చేసిన గడ్డర్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని రాజీవ్ గాంధీ హోల్ సేల్ వెజిటబుల్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఈ మేరకు ఎమ్మెల్యే సుజనా చౌదరికి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ గురువారం రాజీవ్ గాంధీ హోల్ సేల్ వెజిటేబుల్ మార్కెట్ ను సందర్శించారు. దుకాణదారులు తమ సమస్యలను తెలియజేశారు. సుమారు మూడు దశాబ్దాల నుండి రాజీవ్ గాంధీ మార్కెట్లో వ్యాపారాలను నిర్వహిస్తున్నామని సంవత్సరం క్రితం రైల్వే స్థలంలో ఉన్న మార్కెట్ ను ఖాళీ చేయాలని రైల్వే అధికారులు ఆదేశించారన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా వ్యాపారస్తులందరం నగర శివారులోని నున్న ప్రాంతంలో ఆరు ఎకరాల స్థలం కొనుగోలు చేసి మార్కెట్ నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నిర్మాణం పూర్తయ్యేంతవరకు రాజీవ్ గాంధీ పార్క్ వైపు నుంచి కాయగూరల మార్కెట్లోకి వాహనాల రాకపోకలకు వీలు కల్పించాలని వారు కోరారు.. రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి రహదారిలో ఏర్పాటుచేసిన స్లీపర్లు, నెట్లను తొలగింప చేయవలసిందిగా ప్రత్తిపాటి శ్రీధర్ కు వ్యాపారులు విజ్ఞప్తి చేశారు. పలుమార్లు వీఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు..

సమస్యను ఎమ్మెల్యే సుజనా దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని ప్రత్తిపాటి శ్రీధర్ వ్యాపారులకు భరోసా ఇచ్చారు .



# పింఛన్ పంపిణీ అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు - కలెక్టర్



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును ప్రతి లబ్ధిదారుడికి అందజేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదు పంపిణీ కార్యక్రమం ఫిబ్రవరి ఒకటో తారీఖున శనివారం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బంది ఎటువంటి అవినీతికి మరియు ఆరోపణలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు పెన్షన్లను లబ్ధిదారుల ఇంటి వద్దనే పంపిణీ చేయాలని సూచించారు ఒకటవ తేదీన ఐ వి ఆర్ ఎస్ ద్వారా పెన్షన్ దారులకు ఫోన్ చేయడం జరుగుతుందని తెలిపారు ఐ వి ఆర్ యస్ ఫోన్ కాల్స్ లో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారని ప్రవర్తన సరిగా లేదని ఇంటి వద్ద పింఛన్లు పంపిణీ చేయలేదనే సమాధానాలు రాకుండా సిబ్బంది జాగ్రత్త పడాలని హెచ్చరించారు నియమితులైన మండల ప్రత్యేక అధికారులు మరియు మండల అధికారులు పింఛన్ లబ్ధిదారులకు సరిగా పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు నగదు పంపిణీ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో సంబంధిత అధికారులు పర్యవేక్షించాలన్నారు ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ నగదును జనవరి 31 వ తారీఖు సాయంత్రంలోగా అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# మహాత్మా గాంధీ జీవితం చిరస్మరణీయం

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ,నియోజకవర్గ ఇన్చార్జి సనపల అన్నాజీ రావు**

**ఆమదాలవలస , జనవరి 30 :** స్వాతంత్ర్య సాధనలో సత్యం , అహింస ఆయుధాలుగా చేసుకుని భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన జాతిపిత మహాత్మాగాంధీ జీవితం చిరస్మరణీయం అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి ,ఆమదాలవలస నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సనపల అన్నాజీ రావు అన్నారు. జయంతి వర్ధంతి సందర్భంగా స్థానిక వన్వే కూడలి వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రంలో అహింసా శాంతి ఆయుధాలుగా చేసుకొని మన దేశానికి స్వాతంత్రాన్ని అందించిన మహనీయులు ఎందరో స్వతంత్ర సమరయోధులను తయారుచేసిన మహాత్మా గాంధీ సేవలను మన దేశం చిరస్మరణీయంగా గుర్తుపెట్టుకుంటుందని తెలిపారు. అటువంటి మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని వారి బాటలో నడవడానికి ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, సనపల రాజులు, లఖీనేని సాయిరాం, సువ్వారి రమణ, పూజారి త్రినాథ రావు, గురుగుబెల్లి కృష్ణమూర్తి, పప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## జీవ సేంద్రియ ఎరువుల వ్యవసాయం పర్యావరణ హితం:-వి ఏ ఎల్ ప్రతినిధులు

**రసాయనిక ఎరువులు వద్దు....సేంద్రియ ఎరువులు ముద్దు**

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల జిల్లా, పర్చూరు:- రసాయన ఎరువులు వద్దని,సేంద్రియ ఎరు వులు ముద్దని సేంద్రియ ఎరువులతోనే నాణ్యమైన అధిక దిగుబడులు సాధిం చవచ్చని వినూత్న ఆగ్రో టెక్ ప్రతినిధులు అన్నా రు.గురువారం పర్చూరు నియోజకవర్గ పరిధిలోని యద్దనపూడి మండలం, అనంత వరం గ్రామంలో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి కంపెనీ వారు రైతు అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ అవగాహన సదస్సు గుంటూరు ఏరియా సేల్స్ మేనేజర్ ఎం. కోటేశ్వర రావు ఆధ్వర్యంలో జరుగగా ముఖ్య అతిథిగా రీజినల్ మేనేజర్ కె. రామారావు,డెవలప్మెంట్ ఇంచార్జి శివ నాయుడు లు పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా కంపెనీ ప్రతి నిధులు మాట్లాడుతూ నేటి వ్యవసాయంలో రసాయన ఎరువులు మరి యు రసాయన పురుగు మందులు వాడటం నానా టికి పెరిగిందని ఆన్నారు. వీటి ప్రభావం వల్ల మనకు తెలియకుండానే భూమి లో ఉన్న మనకు ఉప యోగపడే జీవరాశులు చనిపోతున్నాయని అన్నారు.పంటపై కూడా రసాయన పురుగు మందులు వాడటం వలన పంటకు ఉపయోగపడే కొన్ని రకాల పురుగులు చనిపోతున్నాయని, అందువలన మన పంట లకు రకరకాలైన క్రొత్త వైరస్ లు,పురుగులు ఆశిస్తున్నాయని అన్నారు. తద్వారా రైతుకు పెట్టు బడి విషయంలో అధికమై భారం కూడా పడుతుంద న్నారు.ఆ పంటలను తిం టున్న మనకు రకరకాల వ్యాధులు వస్తున్నాయని అన్నారు.అదే మీ పొలా ల్లో సేంద్రియ ఎరువులను వాడటం వలన చేను యొక్క భూసారం పెరగ డమే కాకుండా, పంట తెగుళ్లను కూడా తట్టు కుంటుందని,తద్వారా నాణ్యమైన అధిక దిగు బడులను సాధించవచ్చని అన్నారు.అందు వలన రైతులు తమ పంట పొలా ల్లో సేంద్రియ ఎరువులను విరివిగా వాడుకోవాలని అన్నారు.సేంద్రీయ ఎరువు లు,పురుగుమందు లతో పండించిన పంటలకు మార్కెట్లో మంచి గీరాకి ఉందని అన్నారు. అందుకే అన్ని బహుళ జాతి కంపెనీలు సైతం కూడా సేంద్రీయ ఎరువులు, పురుగు మందులపై దృష్టి సారిస్తున్నాయని అన్నా రు.వాటిలో మన కంపెనీ అయిన వినూత్న అగ్రో టెక్ ఎల్ ఎల్ పి ముందు వరుసలో ఉందని అన్నా రు.మా కంపెనీ రైతు శ్రేయస్సే ధ్యేయంగా పని చేస్తుందని,రైతే రాజు అనే నినాదంతో పని చేస్తుంద ని అన్నారు.అదే విధంగా రైతులు పండిస్తున్న వివిధ పంటలలో సస్య రక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు.వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి సంస్థ గత రెండు సంవత్సరాలు గా సేంద్రియ జీవన ఎరు వులను అందిస్తుందని ఆన్నారు.మా కంపెనీలో యోధ సి ఎం ఎస్,యోధ ఆర్గానిక్ పోటాష్,యోధ ఆర్గానిక్ మెన్యూర్, యోధ ప్రోమ్ గ్రానుల్స్ ను సేంద్రీయ ఎరువులుగా అందిస్తున్నామని,అలానే పంటలపై పిచికారీ చేయ డానికి జీవన్ గోల్డ్, రైతు మిత్ర,ప్రణయ్,గ్రో హై లిక్విడ్,డెల్టా ప్రో,తులిప్, యువరాజ్,డైనమైట్, జనని,ట్రిగర్, టర్బో- 2, కే జి ఎఫ్ - 6,రోషిని,ఉజ్వల్, త్రిసూల్,ధర్మ వీర్,రత్నా, పృధ్వీరాజ్,తిరంగా, ఇగ్నిస్ 55,అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, వాల్ యు ప్యాక్ లను అందిస్తున్నా మని,వీటిని మీ పంటలకు వాడుకొని అధికమైన దిగుబడులు పొందాలని అన్నారు.వీటిని వాడు కొనుట వలన భూమిలోని మిత్ర పురుగులను,సూక్ష్మ జీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని తెలి పారు.మేము గత రెండు సంవత్సరాలుగా పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై “రైతు అవగా హన సదస్సు”లను నిర్వ హిస్తున్నామని అన్నారు. అనంతరం కంపెనీ మందు లు వాడి సహకరించిన రైతులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్య క్రమంలో కంపెనీ స్టాఫ్ గోపి,డిఎండి టీమ్ గిరి మరియు రైతు సోదరులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఎస్పీని కలిసిన తూర్పు కాపు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మక్క

**- తూర్పు కాపు సమస్యలను పరిష్కరించాలని వినతి**



**రాజాం , జనవరి 30:** విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్క సాయిబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీని అభినందిస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో ఉన్న తూర్పు కాపు సమస్యల గురించి ఎస్పీకి వివరించారు. ఎన్నో ఏళ్లుగా జిల్లాలో ఉన్న తూర్పు కాపు సమస్యలకు పరిష్కారం కల్పించి కాపులకు న్యాయం చేయాలని కోరారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం కసాపురం ఆఫ్లైన్ బహిరంగ వేలము.






**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్ మండలం కసాపురం దేవస్థానంలో ఈరోజు తేదీ 30.01.2025 సీల్డు టెండరు ( ఆఫ్ లైన్) మరియు బహిరంగ వేలము నిర్వహించబడింది. కార్యనిర్వహణ అధికారి మాట్లాడుతూ సప్లయర్ సామాన్లు కు గానూ 4 సీల్ టెండర్లు, శ్రీ స్వామి వారి అగరబత్తీలకు గాను 2 సీల్డ్ టెండర్లు, ఐస్ క్రీము హక్కుకు గానూ 2 సీల్డ్ టెండర్ , శ్రీ స్వామి వారి పువ్వులు 2 సిల్డ్ టెండర్ , రక్షా కంకణాలకు గాను 1 సిల్డ్ టెండర్ , కండువాలకు గానూ 3 సీల్డ్ టెండర్, ప్లంబింగ్ సామాన్లు 2 సిల్డ్ టెండర్ , ప్రసాదం కవర్స్ 1 సీల్డ్ టెండర్ ,యం.వి. ఫమ్స్ 3 సిల్డ్ టెండర్లు, తమలపాకులకు గానూ 3 సీల్డ్ టెండర్ , ఎలక్ట్రికల్ మెటీరియల్స్ కు గానూ 2 సిల్డ్ టెండర్లు వచ్చినవి, వాటిని రేపటి రోజు ఈ - టెండర్లు పరిశీలించిన పిదప హెచ్చు బిడ్ దారులను కన్ఫర్మ్ చేసి రేపు తెలుపుతాము. అన్నారు

## ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు





**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా జగ్గంపేట స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్ జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మానేపల్లి బంగారురాజు,రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు ముఖ్య అతిథులుగా హాజరై గాంధీజీ,పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధాలుగా దేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ మనకు దూరమై 78 సంవత్సరాలు గడుస్తున్న ఆయన స్ఫూర్తితో భారత దేశ ప్రజలందరూ జీవిస్తున్నారని, ఈరోజు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకొని స్వర్గీయ మాజేటి రమాదేవి జ్ఞాపకార్థం వారి భర్త సత్యనారాయణ 15 మంది పేద ఆర్యవైశ్యులకు వడ్డీ లేని రుణం 25 వేల రూపాయలు చొప్పున అందించడం జరిగిందని, వీరందరికీ జీవనోపాధికి 25000 రూపాయలు ఎంతో ఉపయోగపడతాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో కొత్త బైరవకృష్ణ, దారా శ్రీనివాస్, బొండా నూక రాజు, బొండాడ జగన్, మామిడిపాక సతీష్, కంచర్ల బాబు, బొండ అయ్యప్ప, మానేపల్లి రామానుజ, వి. గణేష్, పొట్టి రాజేష్, కొత్త శ్రీరామకృష్ణ, ఎస్ వెంకన్న బాబు, మతంశెట్టి నారాయణ లావణ్య, నిట్టల శ్రీనివాస్ నాగలక్ష్మి అధిక సంఖ్యలో ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు పాల్గొన్నారు.

## గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ నివిజయవాడ రాజభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు



# విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయండి

**మంత్రి నారాయణను మంత్రివర్గం నుంచి తొలగించాలి**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురంలో జరిగిన సంఘటనపై స్పందించాలి**



**అనంతపురం జనవరి 30:** అనంతపురం నగరంలో నారాయణ విద్యాసంస్థలలో గత 10రోజుల కిందట ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న చరణ్ అనే విద్యార్థి కళాశాల భవనం పైన నుంచి దుకి మరణించడం జరిగింది. తక్షణమే నారాయణ కళాశాల యాజమాన్యాల క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఈరోజు %వాఖీ×% విద్యార్థి సంఘం జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ పిలుపుఇవ్వడం జరిగింది ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్దు ఎస్ఎఫ్ఐ ఉరవకొండ అధ్యక్ష కార్యదర్శ్రు నందు,హరూన్ రషీద్ వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలలో లక్షల రూపాయలు ఫీజులు కట్టించుకొని విద్యార్థుల తల్లిదండ్రులు కళాశాలకు చేర్పిస్తే విద్యార్థులకు మంచి విద్యను అందించి ఒక ఉన్నత స్థానంలో మా బిడ్డలు చేరుతారని ఆశతో కళాశాలకు చేర్పిస్తే నారాయణ విద్యాసంస్థల యాజమాన్యులు తీరు మాత్రం విద్యార్థులు ప్రయోజకులు చేయకుండా వారి శవాలను తల్లిదండ్రులకు అప్పగిస్తున్నారని మండిపడ్డారు. అనంతపురం నగరంలో 10 రోజుల క్రితం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి కళాశాల భవనం పైకి ఎక్కి దూకి మరణిస్తే జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం ఇంతవరకు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం పైన కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు.. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి వైద్యశాఖ మంత్రి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ముగ్గురు కూడా ఈ జిల్లాలో ఉన్నప్పటికీ నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థి చనిపోతే ఇంతవరకు ఈ సంఘటన పైన నోరు మెదపకుండా తమ మంత్రివర్గంలో ఉన్న మంత్రి నారాయణ విద్యా సంస్థల యాజమాన్య కాబట్టి ఇంతవరకు నారాయణ విద్యాసంస్థల పైన రాష్ట్ర ప్రభుత్వం గానీ విద్యాశాఖ మంత్రి గాని జిల్లాలో ఉన్న ముగ్గురు రాష్ట్ర మంత్రులు గాని స్పందించకుండా వెనకేసుకొచ్చేటువంటి దానిలో నిమగ్నమయ్యారు.. జిల్లాలో ఉన్నటువంటి ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ నారాయణ విద్యాసంస్థలు ఇస్తున్న కాసులకు కక్కుర్తి వడి విద్యార్థి చనిపోయినప్పటికీ ప్రభుత్వ నిబంధనలు పాటించకపోయినప్పటికీ ఇంతవరకు ఆ కళాశాలలో ఏం జరిగిందని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందించకుండా వారికి వత్తాసుగా జిల్లాలో పనిచేస్తా ఉన్నారు తక్షణమే ఆర్ఐఓ వెంకటరమణ నాయకులు సస్పెండ్ చేయాలి.. అదేవిధంగా బిల్డింగ్ పైనుంచి దూకి కళాశాల యాజమాన్యులే రక్తపు మరకలు అక్కడ ఉన్నటువంటి చెరిపివేసిన కూడా జిల్లాలో ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం ఇంతవరకు కేసు నమోదు చేయలేదు విద్యార్థి సంఘం నాయకులు అనంతపురం రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు కి కంప్లైంట్ ఇచ్చినప్పటికీ దానిని గాలికి వదిలేసారని పేర్కొన్నారు.. అనంతరం విద్యార్థి మరణం కారణంగా నిరసనగా జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ పిలుపుఇవ్వడం జరుగుతుంది కావున విద్యార్థులు, ఉపాధ్యాయులు మేధావులు రేపటి విద్యాసంస్థలు బంద్ విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పిలుపునిచ్చారు

# రాష్ట్రంపై రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం

**- మరో రూ.లక్షా 40 వేల కోట్ల బకాయిలు**

**- 7 నెలల్లో రూ.22 వేల కోట్ల బకాయిలు చెల్లించిన సీఎం చంద్రబాబు :**

**- బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత**



**అమరావతి : జనవరి 30:** ఒక్కసారి ఛాన్స్ అంటూ బీద అరుపులకు చలించి ఆంధ్రప్రదేశ్ ప్రజలు అవకాశమిస్తే... రాష్ట్రాన్ని అప్పులు ఊబిలో ముంచేసి ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారని జగన్ రెడ్డిపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అయిదేళ్లలో కాలంలో జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్లు అప్పులు చేయగా, లక్షా 40 వేల కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టిందని, ఇప్పుడవి తమ ప్రభుత్వానికి గుది బండగా మారితే, ప్రజలకు శాపంగా పరిణమించాయని విరుచుకుపడ్డారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడు నెలల కాలంలో జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన ఆరోగ్యశ్రీ, ధాన్యం, ఫీజు రియింబర్స్ మెంట్ కు రూ.22 వేల కోట్లను సీఎం చంద్రబాబునాయుడు చెల్లించారన్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. ఒక అసమర్థుడు పాలన వల్ల రాజ్యం ఎంతమేర నష్టానికి గురవుతుందో ఏపీని చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. 5 ఏళ్ల జగన్ పాలన వల్ల రాష్ట్రాభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లడమే కాకుండా, అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమైపోయాయన్నారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దివాళా తీసిందన్నారు. తన అసమర్థత, తుగ్లక్ నిర్ణయాలతో పాటు జల్సాలు, ఆడంబరాలు, ప్రచార యావ కోసం లక్షల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. 5 ఏళ్ల కాలంలో జగన్ రూ.10 లక్షల కోట్లు అప్పులు చేస్తే..వాటి అసలు, వడ్డీ తీర్చడానికి ఏడాదికి రూ.71 వేల కోట్లు అవసరమవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు.

**రూ.8 లక్షల కోట్ల మేర జగన్ లూటీ**

కేవలం 5 ఏళ్ల పాలనా కాలంలో ప్రజలిచ్చిన అధికారాన్ని అడ్డంగా పెట్టుకుని రూ.8 లక్షల కోట్ల జగన్ రెడ్డి ప్రజాధనాన్ని లూటీ చేశారని మంత్రి సవిత ఆరోపించారు. భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులివ్వడంలో...ఇలా ప్రతీ దాంట్లోనూ చేతివాటం చూపుతూ లక్షల కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యం పంపిణీలోనూ చేతివాటం చూపారన్నారు. కేవలం జే ట్యాక్స్ పేరుతో వేల కోట్లు దోచేశారన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు, ఇళ్ల స్థలాల కొనుగోలు, మద్యం అమ్మకాలు, 22(ఏ), అసైన్డ్ భూముల కుంభకోణాల పేరుతో లక్షల కోట్లు కూడబెట్టుకున్నారని మంత్రి సవిత ఆరోపించారు.

**రూ.22 వేల కోట్ల బకాయిల చెల్లింపు**

తీవ్ర ఆర్థిక సంక్షోభంలో అధికారం చేపట్టిన సీఎం చంద్రబాబుపై ఏపీ అప్పులతో బకాయిలు గుదిబండగా మారాయని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. జగన్ అసమర్థత కారణంగా ఒకవైపు బకాయిలు చెల్లిస్తూనే, అసలు, వడ్డీ కూడా తమ ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. గడిచిన ఏడు నెలల్లో రూ.22 వేల కోట్లను ఫీజు రియింబర్స్ మెంట్, ధాన్యం కొనుగోలు, ఆరోగ్య శ్రీ బకాయిలను సీఎం చంద్రబాబునాయుడు చెల్లించారన్నారు. జగన్ చేసిన నిర్వాకంతో రాష్ట్రానికి అప్పులు కూడా పుట్టని పరిస్థితి నెలకొందన్నారు. అప్పులు ఊబిలో కూరుకుపోయిన ఏపీని అభివృద్ధిపథం వైపు నడిపించడానికి సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ రేయింబవళ్లు కృషి చేస్తున్నారన్నారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లోనూ ఒక వైపు అభివృద్ధి పనులు చేపడుతూనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక జగన్ సహా వైసీపీ నేతలు తప్పుడు కూతలు కూస్తూ, సొంత పత్రికలో విషపు రాతలు రాస్తూ రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలు విజ్ఞులని, జగన్ అవాకులు చవాకులు పట్టించుకోరని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు.

## ఉత్తమ పంచాయతీ సర్పంచ్ కు సన్మానం



**రాప్తాడు, జనవరి 30:** ఉత్తమ పంచాయతీ సర్పంచుగా ఎంపికై ఈనెల 26వ తేదీన ఢిల్లీలో జరిగిన భారత గణతంత్ర దినోత్సవ వేడుకలలో నరేంద్ర మోడీ చేతులమీదుగా అవార్డు అందుకున్న రాప్తాడు పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాలును గురువారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీత శాలువాతో సత్కరించి, మొమెంటో అందజేసి అభినందించారు. రాప్తాడు పంచాయతీ అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు నెట్టెం వెంకటేష్, రాప్తాడు, కనగానపల్లి, ఆత్మకూరు కన్వీనర్లు పంపు కొండప్ప, యాతం పోతులయ్య, గంతి శ్రీనివాసులు అన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు

**మీకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురండి**

**పీ.హెచ్.సీ వైద్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**ప్రభుత్వం వైద్యం కోసం ఎంతో ఖర్చు చేస్తోందన్న ఎమ్మెల్యే సునీత**



**అనంతపురం జనవరి 30:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోనిగ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించే విధంగా పని చేయాలని వైద్యులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని ఆత్మకూరు, కురుగుంట, రాప్తాడు, కనగానపల్లి, నాగసముద్రం గేట్, రామగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులతో ఎమ్మెల్యే సునీత సమావేశం నిర్వహించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మీ ఆసుపత్రుల పరిధిలో రోజు ఎంత మంది ప్రజలు వైద్యం కోసం వస్తున్నారు.. ఎంత మంది వైద్యులు, సిబ్బంది ఉన్నారన్నది ఆరా తీశారు. ఉదయం నుంచి ఎప్పటి వరకు అందుబాటులో ఉంటారు.. రాత్రి వేళల్లో పరిస్థితి ఏంటన్నది తెలుసుకున్నారు. అదే సమయంలో వైద్యులు కొన్ని సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రుల్లో అవసరమైన వాటర్ ప్లాంట్స్, షెడ్స్, ల్యాబ్, బెడ్స్, మంచాలు, కంప్యూటర్స్, ప్రింటర్స్, మూడు సీట్ల కుర్చీలు, ఫర్నిచర్, తదితర అవసరాలను గుర్తించాలన్నారు. వీటిపై అన్ని వివరాలు అందిస్తే వాటిని సమకూరుస్తామన్నారు. ప్రజల పట్ల మీరు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో చిన్న వాటికి కూడా అనంతపురం వెళ్లాలని సూచించవద్దని.. ఏదైనా ప్రమాదం అనిపిస్తేనే పెద్దాసుపత్రికి రెఫర్ చేయాలన్నారు. సీజనల్ గా వచ్చే వ్యాధుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వైద్యులు కచ్చితంగా సమయపాలన పాటించాలన్నారు. ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.....

## దివ్యాంగుల కోసం మరిన్ని ప్రత్యేక శిబిరాలు

**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి**



**కనిగిరి జనవరి 30 :** కనిగిరి నియోజకవర్గం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్స్ లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగులు, వృద్ధులకు ఉప కరణాల గుర్తింపు శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుంచి కాకుండా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి దివ్యాంగులు ఈ గుర్తింపు శిబిరానికి తరలివచ్చారు. దివ్యాంగులు, వృద్ధులు పేరు నమోదు చేసుకుని వారికి కావలసిన వివిధ రకాల ఉపకరణాలను త్వరలో మంజూరు చేయమన్నారు. ఎంపికైన వారికి ఓ నెలలో ఉచితంగా ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, బ్యాటరీ ట్రై సైకిల్స్, చేతి కర్రలు, సంక కర్రలు తదితర ఉపకరణాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. వైద్య శిబిరంలో పాల్గొన్న వారిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్వయంగా మాట్లాడి భరోసా కల్పించారు. అత్యవసరంగా అర్హులైన ఐదు మందికి ఉచితంగా వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజర్ జి అర్చన, సిబ్బంది, మానవతా సంస్థ సోమిశెట్టి శ్రీనివాసులు, ఏ ఎల్ ఐ ఎం సి ఓ ప్రతినిధులు, షేక్ జంషెర్ అహ్మద్, దొరసాని, రెహమాన్, కరీముల్లా, తులసి, పార్వతి, అమ్ములు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పలువురికి ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శ




**కోనసీమ జిల్లా జనవరి 30:** మండపేట పట్టణం, కపిలేశ్వరపురం, మండపేట మండలాలలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 4వ వార్డు కు చెందిన కోడూరి లక్ష్మి కుటుంబ సభ్యులను, 17వ వార్డులో రిమ్మలపూడి తులసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే మండపేట మండలం, పాలతోడు గ్రామంలో ఉప్పులూరి సోమరాజు, అప్పసాని లక్ష్మీకాంతం, ఏడిద సీతానగరం గ్రామంలో నంబూరి సూర్యకాంతం, ఏడిద గ్రామంలో హరిదాసుల లక్ష్మి, అవ్వారు వీరవెంకట సత్యనారాయణమూర్తి, యరమాటి సంఘూరావు ల కుటుంబ సభ్యులను, కపిలేశ్వరపురం మండలం, వడ్లమూరు గ్రామంలో గుణ్ణం పద్మావతి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట గుండు వీరతాతరాజు, కాటా గోపి, వల్లూరి నారాయణమూర్తి, రిమ్మలపూడి చంద్రశేఖర్, పాలచర్ల రామకృష్ణచౌదరి, రిమ్మలపూడి రాజాప్రసాద్, వేగుళ్ళ రవికుమార్, పిల్లా తాతాలు, గుణ్ణం సాయిబాబ, అన్నందేవుల సూర్యచంద్రరావు, కోడి సుబ్రహ్మణ్యం, పిల్లా శ్రీను, సరాగుల అబ్బులు, పండా వీర్రాజు, తాతపూడి లాజరు, మందపల్లి శ్రీను, ఏలేటి శ్రీరామ్, అయినంపూడి నాగరాజు, మేడిద భూషణం, మోటూరి రాజుబాబు, కమ్మెళ శివనాగరాజు, పర్వతిన వీర్రాజు, కొలుపోటి సత్యనారాయణమూర్తి, మేకా జేజిబాబు, గొడవర్తి ఎర్రబ్బు, బలుసు శ్రీను, చిట్టూరి ప్రసాద్, పలివెల దానియేలు, పదం ఆనంద్, చిలుకూరి కృష్ణ, కూర్మాన శ్యామ్, గజ్జరపు కామరాజు, పుట్టా వీరేశ్వరరావు, పుట్టా వెంకన్నబాబు, మచ్చా నాగు, పాలచర్ల శిరీష్, శెట్టి రవి, తదితర్లు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్బంగా బాపూజీ వేషం వేసిన వ్యక్తి కి వందనం!...



**ధర్మవరం జనవరి 30:** పూజ్య బాపూజీ వర్ధంతి సందర్భంగా జనవరి 30 వతేది ధర్మవరం టీడీపీ 15 వ వార్డు చేనేత నాయకులు పల్లెం కృష్ణ గాంధీజీ వేష దారిని ప్రేమ పూర్వకముగా పలకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ మనకు ఆదర్శం అని ఆయన సిద్ధాంతాలు ఆచరనీయమని అన్నారు.

## అనాధ ఆశ్రమం లో అన్నదానం!



**ధర్మవరం జనవరి 30:** ధర్మవరం పట్టణం కదిరి గేట్ ప్రాంతానికి చెందిన జంగా కృష్ణ జ్ఞాపకార్థం..జంగం కుటుంబ సభ్యులు గురువారం గొట్లూరు అనాధ ఆశ్రమం లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో శ్రీ మతి జంగా పార్వతి,శ్రీ మతి జంగా అరుణ జంగా రాము సి.రాధ తదితరులు పాల్గొన్నారు. సోదరులు జంగా కృష్ణ కు ఘనంగా నివాళులు అర్పించారు

## ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి



**ధర్మవరం జనవరి 30:** ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా ధర్మవరం పట్టణం గాంధీనగర్ సర్కిల్ లో గల జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి తెలుగుదేశంపార్టీ నాయకులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపానాయకులు మాట్లాడుతూ ఈదేశానికి జాతిపిత మహాత్మా గాంధీ చేసిన సేవలు,త్యాగాలను,దేశ ప్రజలు ఎన్నటికీ మరువరని మహాత్మా గాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం తెలుగుదేశంపార్టీ ముందుకెళ్తుందని, దేశ ప్రజలందరూ జాతిపిత మహాత్మా గాంధీ గారి ఆశయాలను ఆయన ఆదర్శాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని తెదేపా నాయకులు కమతం కాటమయ్య,ఫణి కుమార్ మహేష్ చౌదరి,నాగుర్ బాబు తదితరులు పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది






**ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది**

**రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**నంద్యాల, జనవరి 29:** రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఉందని క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా పెట్టుకోవడమే కాకుండా వాటి వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సంపాదించవచ్చని తెలిపారు . నంద్యాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు అలాగే క్రీడలకు ఆడేవారికి ఎటువంటి సమస్య వచ్చిన మంత్రి ఫరూక్ గారికి తెలియజేసి వాటి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హంద్రీనీవా కాలువ వెడల్పుఒక్క సీజన్లోనే పూర్తి










**- : ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేయడం పక్కా..**

**- : వచ్చే ఆర్థిక సంవత్సరానికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేస్తాం**

**- : రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**

**అనంతపురం, జనవరి 30 :** హంద్రీనీవా కాలువ వెడల్పు పనులను ఒక్క సీజన్లోనే పూర్తి చేయడమే తమ లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

- ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి ఉరవకొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు మంజూరైన రైతులకు పరికరాలను పంపిణీ చేసే కార్యక్రమంలో అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తో కలిసి రాష్ట్ర ఆర్థిక %డ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు.

- లిఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద జిల్లా 37,500 హెక్టార్లు అనగా లక్ష ఎకరాలు లక్ష్యం ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వాలు ఉమ్మడి అనంత జిల్లాకు 34 వేల హెక్టార్ల లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఈరోజు విడిపోయిన సగం జిల్లాకే లక్ష ఎకరాలు లక్ష్యం పెట్టుకున్నామన్నారు. జిల్లా రైతాంగం రుణం తీసుకునే బాధ్యత తమ పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజా ప్రతినిధులపై ఉందని గుర్తుపెట్టుకుని పనిచేస్తున్నామని, ప్రతి రంగంలోనూ మార్పులు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రంలో ఒక్కసారిగా అద్భుతాలు చేయడం అనేది సాధ్యమయ్యే పని కాదన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ప్లానింగ్ కమిషన్ కాకుండా నీతి అయోగ్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. వారం రోజుల కిందట భారతదేశం ఆర్థిక వ్యవస్థకి మార్గదర్శిగా నిలబడే వ్యవస్థ అయిన నీతి అయోగ్ సంస్థ దేశంలో అన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండాలని అధ్యయనం చేసిందని, దేశంలో ప్రధానంగా 18 రాష్ట్రాలను తీసుకోవడం జరిగిందని, 18 రాష్ట్రాలలో మన రాష్ట్రం 17వ స్థానంలో ఉందని, మన తర్వాత చివరిగా పంజాబ్ రాష్ట్రం ఉందన్నారు. ఆర్థికంగా ఐదు ఫ్యాక్టర్లను పెట్టుకొని ఏరంగంలో ఎవరెవరు ఎలా ఉన్నారు అని చూస్తే అన్ని రంగాల్లోనూ మన రాష్ట్రం 17వ స్థానంలో ఉందని తెలిపారు. వారు అప్పు తీసుకునే శక్తి ఉందా లేదా అనేది ప్రత్యేకంగా సర్వే చేశారని, భారతదేశం మొత్తం మీద అప్పు తీసుకోవడానికి అర్హత లేదు, అప్పు తీసుకునే శక్తి లేదు అని తేల్చిన ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని సున్నా మార్కులు వేసిందన్నారు. 18 రాష్ట్రాలకు ఎంతో కొంత అప్పు తీసుకునే అవకాశం ఉంది, తిరిగి కట్టే శక్తి ఉంది, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అప్పు తీసుకునే శక్తి లేదని తేల్చి చెప్పిందని, ఇది ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నుంచే అప్పులు మొదలయ్యాయని, అప్పులు ఉన్నాయనే సాకు చూపించి తప్పించుకోవాలనే ఆలోచన లేదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేయడం పక్కా అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కా అని తెలియజేశారని, అప్పులు ఉన్న పరిస్థితి నుంచి నిలుదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పాఠశాలలు రీఓపెనింగ్ లోపలే తల్లికి వందనం పేరుతో 15,000 రూపాయలను ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, ఇప్పటికే దీపం 2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని ప్రారంభించామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వనంత ఎక్కువగా, అత్యంత ఎక్కువ జనాభాకు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఆర్థికంగా భారమైన సరే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా తీసుకుపోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, టీం చంద్రబాబు పనిచేస్తుందన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ కూటమికి ఓటు వేసి ప్రభుత్వాన్ని మార్చి ప్రజలు చూపించిన విజ్ఞత ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును కాపాడిందన్నారు. రాష్ట్రం వెంటిలేటర్ మీద నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థితికి వచ్చిందని, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు.

- లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ మంత్రి ఇచ్చిన మార్గదర్శకంలో డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్ హబ్ విజయవంతం కావాలంటే డ్రిప్ ఇరిగేషన్ ఉండాలన్నారు. రాష్ట్రంలో 22 మంది విక్రేతలు ఉంటే అందరూ మన జిల్లాలో పనిచేస్తున్నారన్నారు. గతంలో ఉమ్మడి జిల్లాకు 34 వేల హెక్టార్ల లక్ష్యం ఇస్తే, అందులో సగమైన అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరం 37,500 హెక్టార్ల లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఈ లక్ష్యం చేరుకునేందుకు ప్రతిరోజు పని చేస్తున్నామన్నారు.

- అనంతరం డ్రిప్పు మరియు స్ప్రింక్లర్ల పరికరాలను పచ్చజెండా ఊపి మంత్రి ప్రారంభించగా, తదనంతరం రైతుల వద్దకు వెళ్లి పరికరాలను మంత్రి, ఎంపీ, జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ పిడి రఘునాథరెడ్డి, గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్బి శ్రీనివాస్, ఏడి ఫిరోజ్ ఖాన్, మండల ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపీడీవో రవికుమార్, టిడిపి, జనసేన టౌన్, మండల కన్వీనర్ లు, ప్రజాప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞానాన్ని తొలగించేదే ద్యానం వసంత్ ఆద్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ



**కోనసీమ జిల్లా రిపోర్టర్ జనవరి 30:** ప్రతి నెలా అమావాస్య రోజున కాశీ విశ్వనాథ్ సత్యసాయి సేవా మందిరం వద్ద స్వర్గీయ శ్రీ'వెలగల వెంకటరెడ్డి ధ్యానమందిరం లో జరుగు ఉచిత ధ్యాన శిక్షణ, ఆత్మ జ్ఞానం తరగతులు సీనియర్ పిరమిడ్ మాస్టర్ వసంత్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను యోగా మాస్టర్ ఫణికృష్ణారెడ్డి, సీనియర్ పిరమిడ్ మాస్టర్ రాజ్యలక్ష్మి,కొవ్వూరి సునీత అర్తమూరు, పులగుర్త , సోమేశ్వరం, రాయవరం,కొంకుదురు తదితర గ్రామాల నుండి వచ్చిన 45 మంది సభ్యులు శాలువా మెమెంటో తో సత్కరించారు.ఈ సందర్భంగా ఫణికృష్ణారెడ్డి మాట్లాడుతూ యోగా వల్ల శరీరం శక్తి వంతం గా మారితే ధ్యానం వల్ల కాస్మిక్ ఎనర్జీ,ఆత్మ జ్ఞానం, ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితి'కి ఎదగడానికి దోహద పడుతుంది అని ప్రతీ కుటుంబం 'యోగా' 'మెడిటేషన్' జీవితంలో ఒక భాగం గా చేసుకుంటే ఆసుపత్రి లకు, మెడిసిన్ కి దూరంగా ఆరోగ్యం ఆనందంగా జీవించవచ్చు అని తెలియజేశారు

## ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10 లక్షలు విరాళం



**తిరుపతి జనవరి 30:** తిరుపతికి చెందిన బ్లిస్ హెూటల్స్ గ్రూప్ ఛైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టిటిడి ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు. ఈ మేరకు చెక్ ను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందించారు, ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

## సర్వభూపాల వాహనం ట్రయల్ రన్



**తిరుపతి జనవరి 30:** శ్రీవారి రథసప్తమిలో వినియోగించే సర్వభూపాల వాహనం పటిష్టతను పరిశీలించేందుకు గురువారం టిటిడి అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. శ్రీ మలయప్ప స్వామివారు విహరించే అన్ని వాహనాల్లోకి సర్వభూపాల వాహనం ఎక్కువ బరువుగా ఉంటుంది. ఈ వాహన సేవ సమయంలో వాహనబేరర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మా అబ్బాయి పెళ్ళి కి రండి మాజీ ఎమ్మెల్యే కి ఎమ్మెల్యే ఆహ్వానం



**తూర్పుగోదావరి జిల్లా రిపోర్టర్ జనవరి 30:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ JRC కన్వెన్షన్ విష్పర్ వ్యాలీ లో ఫిబ్రవరి 8 వ తేదీన జరగబోయే అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి & ప్రముఖ పారిశ్రామికవేత్త ఆవుల శ్రీ గిరి ప్రకాష్ రెడ్డి సుమల దంపతుల కుమార్తె సుమేఘరెడ్డి ల వివాహ వేడుకకు హాజరు కావాలని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ని కోరుతూ శుభలేఖను అందించిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు.


## ధర్మవరం పట్టణంలో బిజెపి పార్టీలో భారీ చేరికలు

**అన్ని నియోజకవర్గాల్లోకల్ల ధర్మవరం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతకమైన నియోజకవర్గం గా తయారు చేస్తాం: మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు.**



**ధర్మవరం జనవరి 30:** ధర్మవరం శాంతినగర్ 4వ వార్డ్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోయ పెద్ద లింగమయ్య, చిన్న లింగమయ్య మరియు వారి అనుచరులతో కలిసి బిజెపి పార్టీలో చేరారు. సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జి.యమ్. శేఖర్ అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. బిజెపి పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సమావేశంలో మంత్రి, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, సత్య కుమార్ యాదవ్‌ను ధర్మవరం శాసనసభ నియోజకవర్గం అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఈ నియోజకవర్గంలో పలు మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. అరాచక వాదులు, భూకబ్జాదారులు, పేద ప్రజలను భయపెట్టే వారు, సత్య కుమార్ యాదవ్ గెలిచే అవకాశం ఉండదని అనుకున్నారు. కానీ ప్రజలు ఆయనను అఖండ మెజారిటీతో గెలిపించారు. ఆయన గెలుపుతో, చంద్రబాబు నాయుడు క్యాబినెట్లో వైద్య ఆరోగ్య శాఖ బాధ్యతను ఆయనకు కేటాయించారని తెలిపారు. భవిష్యత్తులో ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి కోసం అనేక ప్రముఖ వ్యక్తులు బిజెపి పార్టీలో చేరాలని, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అనేక అవినీతిని మరియు అరాచకాలను నిరసిస్తూ, వారు శుద్ధమైన రాజకీయాలను అనుసరిస్తారని హరీష్ బాబు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ స్వామి, అనంతపురం మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి కార్యాలయ సిబ్బంది, అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, సాకే ఓబులేసు ,డోల రాజారెడ్డి,డి వి శ్యామ్ రావు రూరల్ అధ్యక్షులు గోట్లురు చంద్ర, బిజెపి నాయకురాలు లీలావతి, బిజెపి నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, కృష్ణాపురం షాహిన్నా అహ్మద్, అంగజల రాజు మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొలెస్ట్రాల్ ను తొలగించే పానీయాలు



రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ను తొలగించే పానీయాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో అల్లం ఇంకా నిమ్మరసం ఎంతగానో సహాయపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఎంతగానో సహాయపడతాయి. దీని కోసం ఒక గ్లాస్ లో ఒక టీ స్పూన్ అల్లం రసం ఇంకా ఒక టేబుల్ స్పూన్ నిమ్మరసం కలిపి రోజూ ఉదయం పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ఈజీగా తొలగిపోతుంది. అదే విధంగా ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలల్లో ఒక టీ స్పూన్ పసుపు వేసి రోజూ ఉదయం పూట పరగడుపున తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల పాలల్లో ఉండే యాంటీ ఇన్ ప్లామేటరీ లక్షణాలు ఇంకా యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఉపయోగపడతాయి.అలాగే కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి కూడా మనకు ఎంతో సహాయపడుతుంది. రక్తాన్ని పలుచగా చేసి రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో వెల్లుల్లి మనకు సహాయపడుతుంది. ఒక గ్లాస్ నీటిలో ఒక టీ స్పూన్ తేనె ఇంకా రెండు వెల్లుల్లి రెబ్బల చూర్ణాన్ని వేసి కలిపి పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా తగ్గుతాయి. రక్తంలో కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో ఉసిరికాయ రసం కూడా బాగా తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఒక పెద్ద ఉసిరికాయ నుండి తీసిన రసాన్ని ఒక కప్పు నీటిలో కలిపి రోజూ ఉదయం పూట పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల ఖచ్చితంగా చాలా మంచి ఫలితం ఉంటుంది. అలాగే ఉసిరి, బిభితకీ, హరితకి అనే త్రిఫలాల నుండి తయారు చేసిన త్రిఫలా చూర్ణాన్ని తీసుకోవడం వల్ల కూడా కొలెస్ట్రాల్ స్థాయిలు ఖచ్చితంగా అదుపులో ఉంటాయి.ఒక కప్పు వేడి నీటిలో ఒక టీ స్పూన్ త్రిఫలా చూర్ణాన్ని వేసి 5 నుండి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత ఈ టీని వడకట్టి తాగాలి. ఇలా తాగడం వల్ల కూడా ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుంది. ఇక అశ్వగంధ టీ ని తయారు చేసుకుని తాగడం వల్ల కూడా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఒక కప్పు వేడి నీటిలో ఒక టీ స్పూన్ అశ్వగంధ పొడిని వేసి 5 నుండి 10 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. ఆ తరువాత ఈ టీని వడకట్టి పరగడుపున తాగాలి. ఇలా తాగడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. ఈ విధంగా ఈ పానీయాలను తయారు చేసుకుని తాగడం వల్ల అధిక కొలెస్ట్రాల్ సమస్యల నుండి చాలా

## రోగనిరోధక శక్తి పెరగాలంటే?



లెమన్ గ్రాస్ టీ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది మన రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అలాగే గుండె జబ్బులు రాకుండా కూడా నిరోధిస్తుంది. నిమ్మగడ్డితో చేసిన టీ తాగితే శరీరంలో కొవ్వు ఖచ్చితంగా కరిగి బరువు ఈజీగా తగ్గుతారు.ఇది రక్తంలో చక్కెర స్థాయులను ఈజీగా నియంత్రణలో ఉంచుతుంది. అలాగే లెమన్ గ్రాస్ టీ క్యాన్సర్ కారకాలను నిర్మూలిస్తుంది. జీర్ణ సమస్యలు ఇంకా నిద్రలేమి సమస్యలకు కూడా చెక్ పెడుతుంది. అలాగే కిడ్నీ, ఒత్తి, తలనొప్పి సమస్యలకు నిమ్మగడ్డితో చేసిన టీ చక్కగా పనిచేస్తుంది. లెమన్ గ్రాస్ టీ తాగితే దగ్గు, జలుబు, అలర్జీ ఇంకా గొంతు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరంలో పేరుకుపోయే టాక్సిన్స్ కూడా ఈజీగా బయటకు పోతాయి.లెమన్ గ్రాస్ టీలో చాలా పోషకాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉన్న ఫ్రీ రాడికల్స్ ను ఈజీగా స్వీకరిస్తాయి.అలాగే దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇంకా అలాగే గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు రాకుండా అడ్డుకుంటాయి. లెమన్ గ్రాస్లో సిట్రల్ ఇంకా జేరేనియల్ అనే రెండు ప్రధాన పదార్థాలు ఉంటాయి. ఇవి గుండెకు ఎంతో రక్షణ కల్పిస్తాయి.ఇంకా అలాగే లెమన్ గ్రాస్ టీ ని ప్రతిరోజు తాగడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశం చాలా వరకు ఈజీగా తగ్గుతుంది. అలాగే లెమన్ గ్రాస్ ఉన్న సిట్రల్ శరీరంలో క్యాన్సర్ పెరగకుండా కూడా ఈజీగా అడ్డుకుంటుంది. ఎందుకంటే ఇది ప్రభావంవంతమైన యాంటీ క్యాన్సర్ సామర్థ్యాలను కలిగి ఉంటుంది. క్యాన్సర్ తో పోరాడటానికి కూడా చాలా బాగా సాయం చేస్తుంది.ఇంకా రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి క్యాన్సర్ కణాలతో పోరాడే శక్తిని కూడా అందిస్తుంది. ఇంకా అలాగే క్యాన్సర్ బారినపడి కీమోథెరపీ, రేడియేషన్ తీసుకుంటున్న వారు కూడా లెమన్ గ్రాస్ టీని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ లెమన్ గ్రాస్ టీ తాగడం వల్ల అది రక్తపోటు కూడా ఈజీగా అదుపులో ఉంటుంది. ఈ లెమన్ గ్రాస్ సిస్టోలిక్ రక్తపోటులో కాస్త తగ్గుదలను ఇంకా డయాస్టోలిక్ రక్తపోటులో స్వల్ప పెరుగుదలను తీసుకురావడంలో చాలా ప్రభావంతంగా పనిచేస్తుంది. దీనివల్ల రక్తపోటు ఈజీగా నియంత్రణలో ఉంటుంది. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల రక్తపోటు కూడా తగ్గుతుంది. మూత్ర ఉత్పత్తిని కూడా పెంచుతుంది.

## వ్యాయామం ఆరోగ్యానికి గొప్ప వరం?



ప్రతి ఒక్కరూ కూడా ఆరోగ్యకరమైన ఇంకా సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఇంకా అలాగే సాధ్యమైనంత ఎక్కువ కాలం తమ వృద్ధాప్యాన్ని ఆలస్యం చేయాలని కోరుకుంటారు.అయితే క్రమం తప్పకుండా వ్యాయా మం చేయడం అనేది మాత్రం జీవితకాలంలో మనం అలవర్చుకోగల ఆరోగ్యకరమైన అలవాట్లలో ఒకటి. ఈ వ్యాయామం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, చాలా దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేస్తుంది. రెగ్యులర్ వ్యాయామాలు మెదడు ఆరోగ్యానికి కూడా చాలా సహాయపడతాయి. డిప్రెషన్, డిమెన్షియా ఇంకా అల్జీమర్స్ వ్యాధి వంటి మానసిక ఆరోగ్య సమస్యలను కూడా చాలా దూరంగా ఉంచవచ్చు. చురుకైన జీవనశైలితో ఇంకా వృద్ధాప్య సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కోవటం సాధ్యమవుతుంది.శారీరక శ్రమ అనేది ఖచ్చితంగా మన ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. అలాగే మానసిక స్థితికి నిద్ర నాణ్యత ఇంకా శక్తిని పెంచుతుంది.అలాగే నడవటం, సైక్లింగ్ చేయడానికి బయలుదేరినప్పుడు రోజులో నెలకొన్ని ఒత్తిడి తొలిగిపోతుంది. వ్యాయామం చేసే వ్యక్తులకు గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, స్ట్రోక్ ఇంకా కొన్ని క్యాన్సర్లు వచ్చే ప్రమాదం తక్కువగా ఉందని కొన్ని అధ్యయనాలు రుజువు చేస్తున్నాయి. ఇది ముందస్తు మరణం ప్రమాదాన్ని కూడా ఈజీగా తగ్గిస్తుంది. ఇంకా అలాగే వ్యాయామం అధిక ఒత్తిడిని దూరం చేస్తుంది. ఎందుకంటే వ్యాయామం చెయ్యడం వల్ల కార్టిసాల్ , ఒత్తిడి హార్మోన్ తగ్గుతుంది.వ్యాయామం అనేక విధాలుగా మన ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది మీ గుండెను ఈజీగా రక్షిస్తుంది. గుండెపోటు ఇంకా స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.అలాగే ఇది వాపును తగ్గిస్తుంది. ఇంకా హార్మోన్లను సమతుల్యం చేస్తుంది, అందువలన రొమ్ము ఇంకా అలాగే ఇతర సాధారణ క్యాన్సర్లను ఈజీగా తగ్గిస్తుంది.వ్యాయామం ద్వారా రక్త ప్రసరణ కూడా బాగా పెరుగుతుంది. ఇక పెరిగిన సర్క్యులేషన్ వల్ల వచ్చే ఎక్కువ శక్తి అనేది స్థిరమైన వ్యాయామం లైంగిక జీవితాన్ని ఈజీగా ప్రేరేపించగలగుతుంది. వ్యాయామం వలన మెదడు చాలా మెరుగ్గా పని చేస్తుంది. వ్యాయామం జ్ఞాపకశక్తి, అభ్యాసం, ఏకాగ్రతను మెరుగుపరుస్తుంది. ఇంకా వ్యాయామం మానసిక స్థితిని మెరుగుపరచడానికి, శక్తిని పెంచడానికి , శరీరం ఇంకా మనస్సులో మొత్తం ఒత్తిడిని తగ్గించడానికి కూడా సహాయపడుతుంది.

## హిమోగ్లోబిన్ పెరగాలంటే?



హిమోగ్లోబిన్ తక్కువగా ఉంది అనుకునే వారు ముందుగా ఆలోచించేది ఏంటి అంటే,డ్రై ఫ్రూట్స్,డ్రై ఫ్రూట్స్ జ్యూస్,డ్రై ఫ్రూడ్స్ లడ్డులు వీటిని ఎక్కువగా తీసుకోవాలి అని ఆలోచిస్తారు.కానీ రోజు మన తినే ఆకుకూరలలో ఒకటైనా గోంగూరని తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది అని మనలో ఎంత మందికి తెలుసు.ప్రత్యేకంగా గోంగూరని ఇష్టపడే వాళ్ళు చాలామంది ఉన్నారు.గోంగూర పప్పు, గోంగూర పచ్చడి,ఇలా చేసుకోవడం అలవాటు.కొంత మంది నాన్వెజ్ ని కూడా గోంగూర తో చేసుకుని ఆస్వాదిస్తూ ఉంటారు.మటన్ గోంగూట,బోటీ గోంగూర,చికెన్ గోంగూర ఇలా చేసుకొని తినే వాళ్ళు కూడా ఉంటారు.మరి గోంగూర తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది అని తెలిస్తే ఇక వదలకుండా తింటారు.అయితే ఎప్పుడు ఒకే స్టయిల్ లో కాకుండా కొంచం వెరైటీ గా ఇవాళ గోంగూర పులిహోరని ఎలా ప్రిపేర్ చేసుకోవాలో తెలుసుకుందాం. ముందుగా ఒక గ్లాస్ రైస్ ఉడికించుకొని పక్కన పెట్టుకోవాలి.తర్వాత ఒక గిన్నె తీసుకొని తగినంత ఆయిల్ వేసి అందులో టీ స్పూన్ పచ్చి సెనగ పప్పు,హాఫ్ టీ స్పూన్ పెసరపప్పు,హాఫ్ టీ స్పూన్ జీలకర్ర, హాఫ్ టీ స్పూన్ ఆవాలు వేసి,చిటపటలాడాక అందులోనే నాలుగు పచ్చిమిర్చి ముక్కలు,నాలుక ఎండుమిర్చి ముక్కలు,గుప్పెడు కరివేపాకు వేసి,హాఫ్ టీ స్పూన్ పసుపు,చిటికెడు ఇంగువ వేసి,అన్నిటిని బాగా ఫ్రై చేసుకోవాలి.ఇప్పుడు ఇందులోనే రెండు కట్టల ఎర్ర గోంగూరని శుభ్రంగా చేసుకొని వీలైనంత సన్నగా తురుముకొని వేసుకోవాలి.ఇప్పుడు ఇందులో కొన్ని వాటర్ పోసి రుచికి సరిపడా ఉప్పు వేసి మూత పెట్టుకోవాలి.గోంగూరని మెత్తగా ఉడికించుకోవాలి.ఇప్పుడు ముందుగా మనం ఉడికించి పక్కన పెట్టుకున్న రైస్ ని ఇందులో వేసి గడ్డలు లేకుండా బాగా కలుపుకోవాలి.ఫైనల్ గా కొన్ని వేరుశెనగ గుళ్ళు వేపుకొని ఇందులో కలిపుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే గోంగూర పులిహోర రెడీ.ఐరన్ ఫుల్ గా ఉండే ఈ గోంగూర తో పిల్లలకి తరచూ ఇలా చేసి పెట్టడం వల్ల చాలా మంచిది,మనకు ఎల్లపుడు మార్కెట్ లో మనకి అందుబాటులో ఉండే ఈ గోంగూరతో నిముషాలలో ఈ పులిహోర చేసుకోవచ్చు.రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం, మీరు ట్రై చేయండి.

## ఇవి తింటే లివర్లో చెత్తంతా పోయి



మన దేశంలో చాలా మంది కూడా తమ లివర్ ఫెయిల్యూర్ అయి చనిపోతున్నారు. కేవలం శరీరానికే కాకుండా లివర్కు కూడా కొన్ని రకాల పోషకాలు అనేవి ఖచ్చితంగా చాలా అవసరం. మరి లివర్ ఆరోగ్యంగా ఉండి అది చక్కగా పనులను నిర్వర్తించాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. లివర్ని ఆరోగ్యంగా ఉంచడంలో బొప్పాయి పండు చాలా బాగా సహాయ పడుతుంది. ఎందుకంటే బొప్పాయి పండులో ఉండే విటమిన్లు, ఎంజైమ్లు.. లివర్పై పని భారాన్ని చాలా ఈజీగా తగ్గిస్తాయి. పైగా ఇవి లివర్ ఫ్యాట్ను కూడా దూరం చేస్తాయి. మన లివర్ ఆరోగ్యంగా పనిచేసేలా చేస్తాయి.ఇంకా అదే విధంగా బ్లూ బెర్రీస్, సిట్రస్ పండ్లు ఇంకా కివీ కూడా లివర్ ఆరోగ్యాన్ని ఎంతగానో మెరుగుపరుస్తాయి.ఇంకా అలాగే బెర్రీస్లో కూడా చాలా రకాలు ఉన్నాయి. వీటిల్లో ఏది తిన్నా కూడా లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు చాలా చక్కగా పని చేస్తుంది. ఎందుకంటే వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లు అనేవి బాగా మెండుగా ఉంటాయి. అందుకే ఇది లివర్పై ఒత్తిడి పడకుండా చేస్తుంది.ఇంకా అలాగే ఆవకాడోలో చాలా రకాల ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. అందుకే వీటిని తినడం వల్ల ఎన్నో సమస్యలను ఈజీగా తగ్గించుకోవచ్చు. ఆవకాడోలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు.. లివర్కి మంచి రక్షణ కవచంలా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే చెడు కొవ్వులను బయటకు పంపుతుంది. ఇంకా అలాగే ఆస్టియోపోరోసిస్ అనే ముప్పు నుంచి లివర్ని కాపాడుతుంది.ఇంకా అలాగే ప్రతి రోజూ కూడా ఓ యాపిల్ తింటే శరీరం చాలా ఆరోగ్యంగా ఉంటుందని, డాక్టర్తో ఏమాత్రం పని ఉండదని మన ఆరోగ్య నిపుణులు ఊరికే చెప్పలేదు. యాపిల్ ని ప్రతి రోజు తినడం వల్ల లివర్ ఆరోగ్యం బాగా మెరుగుపడుతుంది. అందుకే రోజుకొక యాపిల్ తింటే ఖచ్చితంగా లివర్కి సంబంధించిన సమస్యలన్నింటినీ చాలా దూరం చేసుకోవచ్చు. పైగా మనం యాపిల్ తినడం వల్ల లివర్ చాలా ఈజీగా డీటాక్స్ అవుతుంది. లివర్ చాలా చక్కగా పని చేస్తుంది. అలాగే లివర్ ఫ్యాట్ను కూడా తగ్గిస్తుంది.

## అంజీర్ ఆకులతో ఆరోగ్య ప్రయోజనాలు?



అంజీర్ ఆకులు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటివల్ల ఎన్నో రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.గుండె జబ్బులతో బాధపడే వారికి కూడా అంజీర్ ఆకులను తీసుకోవడం మేలు చేస్తుంది. అంజీర్ ఆకులలో ఒమేగా -3, ఒమేగా -6 ఉన్నాయి, ఇవి గుండెను బలోపేతం చేస్తాయి. కాబట్టి గుండెను దృఢంగా చేసేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు కూడా నియంత్రణలో ఉంటాయి.ఆ ఆకులలో మంచి మొత్తంలో పొటాషియం, కాల్షియం ఉంటాయి. ఇవి ఎముకల ఎముకల సాంద్రతను బలపరుస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల ఎముకల్లో నొప్పి సమస్య నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. అంతే కాదు, అంజీర్ ఆకులలో పెక్టిన్ అనే కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరం నుండి అదనపు కొలెస్ట్రాల్ను తొలగిస్తుంది.ఎముకలు బలహీనంగా ఉంటే అంజీర్ ఆకులను తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. ఈ ఆకులతో తయారు చేసిన పొడిని తీసుకోవడం వల్ల శరీరానికి పొటాషియం, కాల్షియం లభించి చాలా ఎముకలు దృఢంగా మారుతాయి. ఇందుకోసం అంజీర్ ఆకుల పొడిని ఉపయోగించాలి.అంజీర్ ఆకులను ఎండబెట్టి పొడి చేసుకోవచ్చు. అర చెంచా పొడిని ఒక కప్పు నీళ్లలో కలిపి టీ లాగా తాగాలి. రెండు విధానాలు అపారమైన ప్రయోజనాలను కలిగి ఉన్నాయి.5 అంజూర ఆకులను నీటిలో వేసి 10 నిమిషాలు మరిగించాలి. ఆ తర్వాత ఆ నీటిని టీగా తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.ఈ ఆకులతో అద్భుతమైన యాంటీ డయాబెటిక్ లక్షణాలు లభిస్తాయి. అంజీర్ ఆకులను తాజాగా లేదా ఎండబెట్టి తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్నో యాంటీ డయాబెటిక్ లక్షణాలు ఉన్నాయి.కాబట్టి ఖచ్చితంగా ఈ ఆకులని ఉపయోగించుకోండి. ఖచ్చితంగా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలని సులభంగా పొందుతారు. నిత్యం ఎంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి ఖచ్చితంగా ఈ ఆకులని ఉపయోగించుకోండి.

## బిజినెస్

### కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త



తాజాగా కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త తెలిపింది. అది కూడా ఏకంగా రెండు శుభవార్తలు చెప్పడం నిజంగా హర్షదాయకమని చెప్పాలి. ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండుసార్లు డి ఏ పెంచుతున్న విషయం అందరికీ తెలిసిందే.. అందులో ఒకసారి జనవరిలో.. మరొకసారి జూలైలో.. డీఏ పెంపు జరుగుతూ ఉంటుంది. ఈ రెండు డి ఏ లు కూడా ప్రతి సంవత్సరం పెరుగుతాయి అందుకే ఏడో వేతన సంఘం సిఫారసు మేరకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచడం జరిగింది. అయితే ఇప్పుడు మరొకసారి 2023 కు సంబంధించిన డీఏ జనవరిలో పెరగకుండా మార్చిలో పెరిగింది. అయితే 2023 నుంచే అది అమలులోకి రావడం గమనార్హం. జూలైలో పెరగాల్సిన డిఏ పెంపుపై కూడా త్వరలోనే అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది. ఈ డి ఏ పెంపుతో పాటు ఫిట్మెంట్ ఫ్యాక్టర్ ని కూడా కేంద్రం పెంచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనివల్ల జీతం బాగా పెరుగుతుంది అని ఫిట్మెంట్ ఫ్యాక్టర్ ద్వారా బేసిక్ వేతనం రూ. 18000 నుండి రూ.26 వేల వరకు పెరిగే అవకాశం ఉందని సమాచారం. డి ఏ పెంపు ఫిట్మెంట్ ఫ్యాక్టరీ పై కేంద్రం ఒకేసారి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తాజా సమాచారం. ఇకపోతే 2023 జూలైలో పెరగబోయే డి ఏ నాలుగు శాతం పెరిగింది అంటే అది 42 నుంచి ఇప్పుడు 46 శాతానికి పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.. తో భారీగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు పెరగడమే కాదు వారి కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇవ్వబోతుంది కేంద్ర ప్రభుత్వం. ఇకపోతే వీటితోపాటు కోవిడ్ సమయంలో పెండింగ్లో ఉన్న 18 నెలల డిఏ బకాయిలు కూడా రావాల్సి ఉండగా సుమారుగా రెండు లక్షల రూపాయల వరకు ఒక్కొక్క ఉద్యోగికి ఈ డబ్బు అందాల్సి ఉంది . ఇప్పుడు దీనిని కూడా విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి..


### కీలక ఖనిజాల మిషన్‌కు రూ.34,300 కోట్లు



జాతీయ ప్రాధాన్యత ఉన్న అరుదైన రాగి, లిథియం, నికెల్, కోబాల్ట్ వంటి 24 కీలక ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకోసం జాతీయ కీలక ఖనిజాల మిషన్ (ఎన్‌సీఎం) పేరుతో ప్రత్యేక జాతీయ మిషన్ ఏర్పాటు చేసింది. బుధవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఇందుకు ఆమోదం తెలిపింది. ఈ కీలక ఖనిజాల దిగుమతులను తగ్గించి, స్వయం సమృద్ధి సాధించేందుకు ఈ మిషన్ ద్వారా వచ్చే ఏడేళ్లలో రూ.34,300 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్ర సమాచార, ప్రసారా ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. ఇందు లో రూ.18,000 కోట్లు ప్రభుత్వ రంగ సంస్థలు, రూ.16,300 కోట్లు ప్రైవేటు సంస్థలు పెట్టుబడు లు పెడతాయన్నారు. ప్రస్తుతం దేశంలో నడుస్తున్న వాహనాల్లో దాదాపు 90 శాతం పెట్రోల్, డీజిల్ వంటి శిలాజ ఇంధనాలతో నడుస్తూ, పెద్ద ఎత్తున పర్యావరణా న్ని కలుషితం చేస్తున్నాయి. విద్యుత్ వాహనాల ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. అయితే ఈ వాహనాలకు అవసరమైన బ్యాటరీలతో పాటు పవన విద్యుత్ కేంద్రాల టర్బైన్లు, విద్యుత్ పరికరాలు, సరఫరాల్లోనూ ఈ ఖనిజాలది కీలక పాత్ర. ప్రస్తుతం మన దేశంలో ఈ ఖనిజ నిక్షేపాలు, నిల్వలు చాలా తక్కువ. ఈ సమస్యను అధిగమించేందుకు దేశ, విదేశాల్లో ఈ ఖనిజాల అన్వేషణ, ప్రాసెసింగ్, ఉత్పత్తి, రీసైక్లింగ్ వరకు అన్ని స్థాయిల్లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రభు త్వం ఈ మిషన్ ప్రారంభించింది. విదేశాల్లో ఈ తరహా ఖనిజాల అన్వేషణ, ఉత్పత్తికి ముందుకు వచ్చే దేశీయ కంపెనీలకు కూడా ప్రభుత్వం సహాయ పడుతుందని వైష్ణవ్ చెప్పారు.

## అమెరికా టెక్‌స్టాక్స్ భారీగా పతనం

# ఒక్కరోజులోనే రూ. 51లక్షల కోట్లు క్షీణిత




చైనాకు చెందిన ఎఐ మోడల్ డీప్‌సీక్ టెక్నాలజీ ప్రపంచంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. అంతేకాదు అమెరికా మార్కెట్లను కుదిపేస్తోంది. ఈ చైనా ఎఐ యాప్ కారణంగా అమెరికన్ టెక్ కంపెనీలు బెంబేలెత్తిపోతున్నాయి. యుఎస్ మార్కెట్లో చిప్ కంపెనీ ఎన్‌విడియా విలువ 600 బిలియన్ డాలర్లు (రూ. 51.31 లక్షల కోట్లు) క్షీణించింది. అమెరికా చరిత్రలోనే ఈ కంపెనీకి ఒక్కరోజు అతిపెద్ద పతనం కా వడం గమనార్హం. ఎన్విడియా విలువ 2.90 ట్రిలియన్ డాలర్లకు (రూ.251 లక్షల కోట్లు) తగ్గింది. అంతకుముందు ఇది రూ.302 లక్షల కోట్లకు పైన ఉంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనీస్ స్టార్టప్ డీప్‌సీక్ గురించి హెచ్చరిస్తూ, ఇది అమెరికా టెక్నాలజీ పరిశ్రమకు మేల్కొలుపు పిలుపు అని అన్నారు. టెక్ కంపెనీ ఎన్విడియా షేర్లు 142.62 డాలర్ల నుండి 118.58 డాలర్లకి పడిపోయాయి. ఎన్విడియా షేర్ల పతనం ప్రభావం అమెరికన్ స్టాక్ ఇండెక్స్ నాస్‌డాక్‌పై కూడా కనిపించింది. నాస్‌డాక్ భారీగా 612.47 పాయింట్లు అంటే 3.07 శాతం క్షీణించింది. రెండో అమెరికన్ ఇండెక్స్ ఎస్ అండ్ పి 500 టెక్ సెక్టార్ 5.6 శాతం పతనమైంది. ఎన్‌విడియా హువాంగ్ సంపద 1 రోజులో రూ.1.79 లక్షల కోట్లు తగ్గింది. సోమవారం అమెరికన్ మార్కెట్‌లో జరిగిన పరిణామాల తర్వాత కంపెనీలు చైనీస్ ఎఐ మోడల్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని ట్రంప్ అన్నారు. చైనీస్ ఎఐ మోడల్‌లు అమెరికన్ కంపెనీల కంటే చాలా చౌకైనవి, ఈ డీప్‌సీక్ పూర్తిగా ఉచిత, ఓపెన్ సోర్స్ ఎఐ మోడల్‌గా ఆదరణ పొందుతోంది. ఇది కాకుండా ఈ చైనా మోడల్‌ను చాలా తక్కువ ఖర్చుతో తయారు చేశారు. అయితే ఎన్విడియా, మైక్రోసాఫ్ట్, మెటా వంటి అమెరికన్ కంపెనీలు ఎఐ మోడల్‌లను తయారు చేయడంలో భారీ పెట్టుబడి పెట్టాయి. డీప్‌సీక్ కంపెనీ తన ఎఐ మోడల్‌ను కేవలం రూ.48.45 కోట్లతో అభివృద్ధి చేసిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. ఈ చైనా ఎఐ యాప్ ఆపిల్ యాప్ స్టోర్‌లో నం.1 స్థానానికి ఎగబాకింది. చైనీస్ కంపెనీ హాంగ్‌జౌ రూపొందించిన ఈ ఎఐ చాట్‌బాట్ డీప్‌సీక్ అత్యధికంగా డౌన్‌లోడ్ చేసిన యాప్‌గా మారింది. ఇది ప్రారంభించిన ఒక వారంలోనే ఊపందుకుంది. జనరేటివ్ ఎఐ స్పేస్‌లో చాట్ జిపిటి, ఇతర ప్రత్యర్థి సంస్థలను అధిగమించి అమెరికా, బ్రిటన్, చైనా, ఇండియా వంటి కీలక మార్కెట్లలో యాపిల్ స్టోర్‌లో మొదటి స్థానాన్ని చేజిక్కించుకుంది. అయితే భారత్‌లో గూగుల్ ప్లేలో డీప్‌సీక్ నం.26, చాట్ జిడిపి నం.4 స్థానంలో ఉంది. కానీ వచ్చే రోజుల్లో మార్పులు చోటుచేసుకోవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పర్ప్లెక్సిటీ వ్యవస్థాపకుడు అరవిం ద్ శ్రీనివాస్ బహిరంగంగా వ్యాఖ్యలు చేస్తూ, చైనా డీప్‌సీక్‌కు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని, మొదటిసారి చాట్ జిపిటిని ఎవరు అధిగమిస్తారో చెప్పలేమని అన్నారు. మైక్రోసాఫ్ట్ సిఇఒ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పరోక్షంగా స్పందిస్తూ, చైనాలో జరుగుతున్న పరిణామాలను తీవ్రంగా పరిగణించాల్సి ఉందని అన్నారు.

## రెండో రోజు లాభాల్లో భారత స్టాక్ మార్కెట్లు



భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు గురువారం కూడా లాభాల్లో కొనసాగుతున్నాయి. అయితే కొన్ని రంగాలు మిశ్రమ ఫలితాలను సాధించాయి. ఈరోజు సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు కొన్ని నష్టాలతో ప్రారంభమైనా, ఆ తర్వాత పెరిగాయి. ఆటో, ఐటీ రంగాలు నష్టాల్లో ఉండగా, ఇతర రంగాలు లాభాలను నమోదు చేశాయి. ఈ క్రమంలో ఉదయం 10 గంటలకు బీఎస్‌ఈ సెన్సెక్స్ 134.74 పాయింట్లు పెరిగి 76,667.70 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 66.60 పాయింట్లు లాభపడి 23,229.70 వద్ద ట్రేడైంది. ఇదే సమయంలో బ్యాంక్ నిఫ్టీ 91 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 372 పాయింట్లు వృద్ధి చెందింది. ఈ నేపథ్యంలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్సర్వ్, హిందాల్కో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ాచీ+జ కంపెనీల స్టాక్స్ టాప్ 5 లాభాల్లో ఉండగా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, ×జ×జ×, ఎణఖీజ లైఫ్ సంస్థల స్టాక్స్ టాప్ 5 నష్టాల్లో ఉన్నాయి. ఈ క్రమంలో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే మంచి లాభాలను దక్కించుకున్నారు. టాటా మోటార్స్ మూడో త్రైమాసిక ఫలితాల్లో లాభాల క్షీణతతో బలహీనపడింది. ముఖ్యంగా జాగ్వార్ ల్యాండ్ రోవర్ విభాగం, దేశీయ కార్ల అమ్మకాల్లో తగ్గుదల కారణంగా టాటా మోటార్స్ షేర్లు దాదాపు 8.5% పడిపోయాయి. దీంతో ఆటో ఇండెక్స్ మొత్తం 1.2% క్షీణించింది. ఐటీ రంగంలో కూడా లాభాలు తగ్గాయి, ఐటీ ఇండెక్స్ 0.5% పడిపోయింది. ప్రస్తుతం 13 ప్రధాన రంగాలలో తొమ్మిది రంగాలు లాభాలను నమోదు చేశాయి. ముఖ్యంగా స్మాల్-క్యాప్, మిడ్-క్యాప్ స్టాక్స్ వరుసగా 0.5%, 0.4% పెరిగాయి.

## యువ భారత్ జోరు సాగని..!

# ఇంగ్లాండ్‌ను ఢీకొట్టనున్న టీమిండియా!



మలేషియా వేదికగా జరుగుతున్న అండర్-19 వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్‌లో భాగంగా టీమిండియా ఇంగ్లాండ్‌తో జనవరి 31న తలపడనున్నది. ఐసీసీ టోర్నీలో ఇప్పటి వరకు టీమిండియా వరుస విజయాలతో సెమీ ఫైనల్ వరకు చేరింది. ఇక కీలకమైన సెమీస్‌లోనూ నిక్కీ ప్రసాద్ నేతృత్వంలోని యువ భారత్ జోరును కొనసాగిస్తే ఫైనల్‌కు చేరుకోనున్నది. గ్రూప్ దశలో వెస్టిండిస్, మలేషియా, శ్రీలంకపై వరుస విజయాలను నమోదు చేసి సూపర్ సిక్స్‌కు చేరింది. సూపర్ సిక్స్ దశలో తొలి మ్యాచ్‌లో ఎనిమిది వికెట్ల తేడాతో, రెండో మ్యాచ్‌లో స్కాట్లాండ్ జట్టుపై 150 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది.

**త్రిష జోరు కొనసాగాలని..**

సూపర్ సిక్స్ దశలో స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయి త్రిష గొంగడి అద్భుత బ్యాటింగ్‌తో అలరించింది. అండర్-19 టీ20 వరల్డ్ కప్ చరిత్రలో తొలిసారిగా సెంచరీ చేసిన బ్యాటర్‌గా చరిత్ర లిఖించింది. స్కాట్లాండ్ జట్టుపై 59 బంతుల్లోనే 10 పరుగులు చేసింది. ఇందులో 13 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో కేవలం 53 బంతుల్లోనే అజేయ సెంచరీ చేసింది. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో మరో ఓపెనర్ జీ కమలినీ సైతం 42 బంతుల్లో 51 పరుగులతో రాణించింది. టోర్నీలోని ఐదు మ్యాచుల్లో త్రిష 76.66 సగటుతో 230 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బ్యాట్స్‌వుమెన్స్ దేవినా పెర్రిన్ 131 పరుగులతో రెండో స్థానంలో ఉంది. స్కాట్లాండ్‌తో మ్యాచ్‌లో భారత్ బౌలర్లు అద్భుత ప్రదర్శన చేసి 58 పరుగులకే ఆలౌట్ చేశారు. ఈ మ్యాచ్‌లు ఆయుషి శుక్లా ఎనిమిది పరుగులు ఇచ్చి నాలుగు వికెట్ల పడగొట్టింది. వైష్ణవి శర్మ ఐదు పరుగులు ఇచ్చి మూడు వికెట్లు, గొంగడి త్రిష ఆరు పరుగులు ఇచ్చి మూడు వికెట్ల చేసింది. వైష్ణవి ఇప్పటి వరకు 12 వికెట్ల పడగొట్టగా.. ఆయుషి పది వికెట్ల తీసింది. భారత జట్టు : నిక్కీ ప్రసాద్ (కెప్టెన్), సానికా చల్కే, జీ త్రిష, జీ కమలిని, భావికా అహిరే, ఈశ్వరి అవసరే, మిథిలా వినోద్, జోషితా వీజే, సోనమ్ యాదవ్, పరుణికా సిసోడియా, కేసరి ధృతి, ఆయుషి శుక్లా, ఆనందిత కిషోర్, వైష్ణన్, ఎండీ షబ్నం.

**ఇంగ్లాండ్ జట్టు :** అబి నార్గ్రోవ్ నార్గ్రోవ్ (కెప్టెన్), ఫోబ్ బ్రెట్, ఒలివియా బ్రిస్డెన్, టిల్లీ కోర్టీన్ కోల్‌మన్, ట్రూడీ జాన్సన్, కేటీ జోన్స్, షార్లెట్ లాంబార్ట్, ఈవ్ ఓనీల్, దేవినా పెర్రిన్, జెమిమా స్పెన్స్, షార్లెట్ స్టబ్స్, అమృతా సురెన్‌కుమార్, ప్రిషా థానవాలా, ఎరిన్ థామస్, గ్రా థానవాలా.

### ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ



గాలే: శ్రీలంకతో జరుగుతున్న ఫస్ట్ టెస్ట్ ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా బ్యాటర్ ఉస్మాన్ ఖవాజా డబుల్ సెంచరీ చేశాడు. అతను 232 రన్స్ చేసి ఔటయ్యాడు. ఫస్ట్ బ్యాటింగ్ చేస్తున్న ఆస్ట్రేలియా తాజా సమాచారం ప్రకారం 143 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 600 రన్స్ చేసింది. శ్రీలంకలో సచిన్ చేసిన డబుల్ సెంచరీ రికార్డును ఖవాజా బ్రేక్ చేశాడు. 2010లో సచిన్ 37 ఏళ్ల వయసులో డబుల్ సెంచరీ నమోదు చేశాడు. ఆ మ్యాచ్లో అతను 347 బంతుల్లో 203 రన్స్ చేశాడు. అయితే ఖవాజా 38 ఏళ్ల వయసులో డబుల్ సెంచరీ చేయడం విశేషం. 15 ఏళ్ల క్రితం సచిన్ నమోదు చేసిన ఓల్డెస్ట్ ప్లేయర్ రికార్డును ఖవాజా బ్రేక్ చేశాడు. శ్రీలంకలో డబుల్ సెంచరీ స్కోర్ చేసిన తొలి ఆసీస్ బ్యాటర్‌గా కూడా ఖవాజా నిలిచాడు. టెస్టుల్లో ఆస్ట్రేలియా తరపున మైఖేల్ స్లేటర్ అత్యధికంగా 219 రన్స్ చేయగా, ఇప్పుడు ఆ రికార్డును ఖవాజా దాటేశాడు.

## స్పోర్ట్స్

### ఫిబ్రవరి 16న ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవ వేడుకలు!

**రోహిత్ లాహోర్‌కు వెళ్లేది అనుమానమే..?**



పాకిస్థాన్ వేదికగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ జరుగనున్నది. ఫిబ్రవరి 19 నుంచి టోర్నీ జరుగనున్నది. అంతకు ముందు 16న లాహోర్‌లో చాంపియన్స్ ట్రోఫీ ప్రారంభోత్సవం జరుగనున్నది. అయితే, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రారంభోత్సవానికి హాజరవుతాడా? లేదా తెలియాల్సి ఉంది. సమాచారం మేరకు.. బీసీసీఐ రోహిత్‌ను లాహోర్‌కు పంపేందుకు అవకాశం లేదని తెలుస్తుంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసమైనా లాహోర్‌కు వస్తారా ? లేదా అన్న విషయంలో ఐసీసీ, పీసీబీ స్పష్టత ఇవ్వలేదు. ఈ విషయంలో బీసీసీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో ఆసక్తికరంగా మారింది. ఫిబ్రవరి 19న కరాచీలోని నేషనల్ స్టేడియంలో పాకిస్థాన్ న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ ముందు షెడ్యూల్ చేసిన కార్యక్రమాల జాబితాకు చైర్మన్ మోహ్సిన్ నఖ్వీ ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 7న గడాఫీ స్టేడియాన్ని పీసీబీ పునః ప్రారంభించనున్నది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి షాబాజ్ షరీఫ్‌ను, 11న కరాచీలో నేషనల్ స్టేడియం పునః ప్రారంభోత్సవానికి అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీని అతిథిగా ఆహ్వానించారు. ఫిబ్రవరి 16న లాహోర్‌లో జరిగే కెప్టెన్ల ప్రెస్ కాన్ఫరెన్స్, ఫొటోషూట్ కోసం పీసీబీ, ఐసీసీ షెడ్యూల్‌ను రూపొందించినట్లుగా సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మక లాహోర్ కోటలోని హుజురి బాగ్‌లో జరుగుతుంది. బోర్డుల అధికారులు, ప్రముఖులు, క్రీడా దిగ్గజాలు, ప్రభుత్వ అధికారులను ఆహ్వానించనున్నారు. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన మొదటి లీగ్ దశ మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతుంది. ఆ తర్వాత టీమిండియా జట్టు వారం పాటు విరాం దొరుకుతుంది. మార్చి 2న న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడుతుంది. భారత జట్టు చివరిసారిగా 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. అప్పుడు మహేంద్ర సింగ్ ధోనీ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నారు. 2002లో వర్షం కారణంగా ఫైనల్ రద్దయ్యింది. ఆ సమయంలో భారత్, శ్రీలంక జట్లను సంయుక్తంగా విజేతలుగా నిలిచాయి. భారత జట్టు మొత్తం నాలుగు సార్లు ఫైనల్‌కు చేరింది. 2000, 2017లో టీమిండియా చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరింది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఎనిమిది జట్లు పాల్గొననుండగా.. మొత్తం 15 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈసారి మ్యాచులను పాకిస్తాన్, దుబాయి ఆతిథ్యం ఇస్తాయి. భారత జట్టు అన్ని గ్రూప్ దశ మ్యాచులు దుబాయిలోనే జరుగుతాయి. అయితే, మిగిలిన జట్ల మ్యాచ్‌లు పాకిస్తాన్‌లో మాత్రమే జరుగుతాయి. ఈ టోర్నమెంట్ 19 రోజుల పాటు కొనసాగుతుంది. పాకిస్థాన్‌లోని రావల్పిండి, లాహోర్, కరాచీ స్టేడియాల్లో మ్యాచ్‌లను నిర్వహిస్తాయి. పాకిస్తాన్‌లోని ప్రతి మైదానంలో మూడు గ్రూప్ మ్యాచులు జరుగుతాయి. భారత్‌లోనే పాల్గొనే మూడు గ్రూప్ మ్యాచ్‌లు, మొదటి సెమీ ఫైనల్ దుబాయిలో జరుగుతాయి.

# సల్మాన్‌ఖాన్‌తో వన్స్‌మోర్ అంటున్న రష్మిక




గతేడాది పుష్ప 2 ది రూల్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది కన్నడ సోయగం రష్మిక మందన్నా. ఈ భామ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉందని తెలిసిందే. ఇప్పటికే ఏఆర్ మురుగదాస్ డైరెక్షన్‌లో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తోన్న సికిందర్ సినిమాలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా ఈ భామ మరోసారి సల్లూభాయ్‌తో రొమాన్స్ చేయబోతుందన్న క్రేజీ వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ డైరెక్షన్‌లో రాబోతున్న చిత్రం అట్లీ 6 సల్మాన్ ఖాన్ హీరోగా నటిస్తున్నాడు. ఈ మూవీలో కూడా రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించనుందని, దీనికి సంబంధించి సైన్ కూడా చేసిందని బీటౌన్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే మరి అట్లీ రష్మికను సిల్వర్ స్క్రీన్‌పై ఎలా చూపించబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పాపులర్ ప్రొడక్షన్ హౌస్ సన్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కించనుందని ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ఒక సినిమా విడుదల కాకముందే మరో ఒకే స్టార్ హీరో మరో సినిమాకు సంతకం చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది రష్మిక మందన్నా. ప్రస్తుతం రష్మిక మందన్నా విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఛావా చిత్రంలో నటిస్తోంది. మరోవైపు శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో ధనుష్ నటిస్తోన్న కుబేరలో హీరోయిన్‌గా నటిస్తోంది. ది గర్ల్ ఫ్రెండ్ మూవీ కూడా చేస్తుంది.

# ఈ పేజీ పుష్ప రూల్‌లో ఉంది

## నెట్‌ఫ్లిక్స్ ఇండియాను వదలని పుష్ప 2 ది రూల్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ మూవీ తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలైన గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. పుష్ప 2 ది రూల్ పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్ ఇండియాలోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. కాగా నెట్‌ఫ్లిక్స్ ను కూడా రూల్ చేస్తున్నాడు పుష్పరాజ్. ఎక్స్ బయో కేటగిరీలో ఈ పేజీ పుష్ప రూల్‌లో ఉంది..అంటూ క్యాప్షన్ పెట్టింది నెట్‌ఫ్లిక్స్ ఇండియా. థియేటర్లలో అయినా.. నెట్‌ఫ్లిక్స్‌లో అయినా అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ క్రేజ్ రైజింగ్ అండ్ రూలింగ్.. అంటూ ఎక్స్‌లో ట్వీట్ చేసింది. ఈ మూవీ ఇప్పటికే గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద అత్యధిక రికార్డులు సాధించిన భారతీయ సినిమాలుగా నిలిచిన బాహుబలి 2 ( రూ. 1810 కోట్లు), దంగల్ (సుమారు రూ. 2200 కోట్లు) రికార్డులు బీచ్ చేసి రూ. 2200 కోట్లకుపైగా వసూళ్లు చేసి గ్లోబల్ బాక్సాఫీస్ ఆల్ టైమ్ రికార్డులు బద్దలు కొట్టేసింది. పుష్ప 2 ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాస్ సాధించిన భారతీయ సినిమాగా చెరగని ఫీట్ నమోదు చేసింది. ఈ మూవీలో కన్నడ సోయగం రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించగా.. ఫహద్ ఫాసిల్, రావు రమేష్, జగపతి బాబు, అజయ్, అనసూయ భరద్వాజ్, సునీల్, షణ్ముఖ్, శ్రీతేజ్ కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సీక్వెల్‌కు దేవీ శ్రీ ప్రసాద్, సామ్ సిఎస్ అద్భుతమైన మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించారు.






## స్టార్ యాక్టర్ చేతికి అనుపమ పరమేశ్వరన్ పరదా థియాట్రికల్ రైట్స్

అనుపమ పరమేశ్వరన్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం 'పరదా'. మలయాళ నటి దర్శన, సంగీత కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సినిమా బండి ఫేం ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వం వహిస్తున్నాడు. శ్రీధర్ మక్కువ, విజయ్ డొంకాడ నిర్మిస్తున్న ఈ మూవీ ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్‌ను కూడా విడుదల చేయగా.. మంచి స్పందన వస్తోంది. కాగా ఈ సినిమా మలయాళ వెర్షన్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ మూవీ మలయాళ థియాట్రికల్ హక్కులను పాపులర్ మాలీవుడ్ స్టార్ యాక్టర్ దుల్కర్ సల్మాన్ సొంతం చేసుకున్నాడు. హోంబ్యానర్ వేఫరెర్ ఫిలిమ్స్‌లో పరదా చిత్రాన్ని విడుదల చేయనున్నారు. మిస్టికల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం సంప్రదాయపు కట్టుబాట్లు మహిళలను ఎలా అణచివేస్తున్నాయి. ఎలా ఎదగకుండా అణగదొక్కుతున్నాయి.. వాటిని దాటి మహిళలు ఎలా ఎదుగుతున్నారు అనే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు టీజర్ హింట్ ఇచ్చేస్తుంది. అనుపమ, దర్శన కేరళ నటీమణులు కావడం.. దుల్కర్ సల్మాన్‌కు కూడా హోం స్టేట్ కావడంతో మలయాళంలో సినిమాపై సూపర్ బజ్ క్రియేట్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### తొలి చిత్రానికి సంతకం చేసిన మోనాలిసా



మోనాలిసా భోస్లే.. ప్రస్తుతం ఎక్కడ చూసినా ఈ పేరే మార్మోగిపోతోంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో పూసలమ్ముకునే 16 ఏళ్ల అమ్మాయి రాత్రికి రాత్రే సెన్సేషన్‌గా మారిపోయిన విషయం తెలిసిందే. ఏకంగా బాలీవుడ్ చిత్రంలో నటించే ఆఫర్ వచ్చింది. తాజాగా ఆమె తన తొలి చిత్రానికి సంతకం చేసింది. 'ది డైరీ ఆఫ్ మణిపూర్' చిత్రంలో ఆమెకు ఛాన్స్ ఇవ్వనున్నట్లు దర్శకుడు సనోజ్ మిశ్రా ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన స్వయంగా మోనాలిసా ఇంటికి వెళ్లారు. తాను ఆఫర్ చేసిన చిత్రంలో నటించేందుకు ఆమె నుంచి అంగీకార పత్రంలో సంతకం తీసుకున్నారు. ఇక చిత్రీకరణకు ముందు ముంబైలో మోనాలిసాకు యాక్టింగ్ నేర్పించనున్నారు. ఈ చిత్రంలో రాజ్‌కుమార్ రావు సోదరుడు అమిత్ రావు నటిస్తున్నట్లు టాక్. కుంభమేళాలో మోనాలిసా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చెందిన వీరి కుటుంబం తరాలుగా పూసల దండలు అమ్ముకుని జీవనం సాగిస్తోంది.



# ఇప్పుడు వాళ్లకు అవసరం

## బాలీవుడ్‌పై రెజీనా కసాండ్రా ఆసక్తికర వ్యాఖ్యలు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో చాలా కాలం బాలీవుడ్‌దే హవా నడిచిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే రాను రాను హిందీ సినిమాల హవా తగ్గిపోయి దక్షిణాది చిత్రాల ఇమేజ్ పెరిగిపోయింది. ఇప్పుడు హిందీ సినిమాలో సౌతిండియన్ యాక్టర్లున్నారంటే క్రేజ్ అమాంతం పెరిగిపోతుందంటే.. దక్షిణాది యాక్టర్లు ఎలాంటి ప్రభావం చూపించారో అర్థం చేసుకోవచ్చు. ఇదే విషయం గురించి చిట్‌చాట్‌లో మాట్లాడింది రెజీనా కసాండ్రా

మగిజ్ తిరునేని డైరెక్షన్‌లో అజిత్ కుమార్ నటిస్తోన్న పట్టుదలలో వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది రెజీనా. ప్రస్తుత పరిస్థితుల గురించి రెజీనా మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో గతంలో క్లిష్ట పరిస్థితులుండేవి. సౌతిండియన్ యాక్టర్లకు అక్కడ అవకాశాలు దొరకడం కష్టంగా ఉండేది. అప్పట్లో మీరు సౌత్ నుంచి వచ్చారని తెలిస్తే అవకాశాలు ఇచ్చేవాళ్లు కాదు. దీనికి భాషాపరమైన ఇబ్బందుకు కూడా కారణం కావొచ్చు. కానీ కరోనా తర్వాత ఇండస్ట్రీలో పరిస్థితులు మారిపోయాయి. సౌతిండియా యాక్టర్లకు వాళ్లు కూడా అవకాశాలిస్తున్నారు. తమ సినిమాలకు ఎక్కువ మంది ప్రేక్షకులకు చేరవేయాలంటే దక్షిణాది నటీనటులను ఎంపిక చేయడం తప్పనిసరైందంటూ చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను హిందీ సినిమాకు సైన్ చేశానని.. త్వరలోనే వివరాలు కూడా షేర్ చేసుకుంటానంది. పట్టుదల సినిమాలో నాది పాజిటివ్ రోల్ లేదా నెగెటివ్ రోల్ అని మాట్లాడుకుంటున్నారు. ప్రేక్షకులకు నా పాత్ర గురించి ఆ విధంగా మాట్లాడుకోవడం ఎంతో నచ్చిందని పేర్కొంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com